KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 151 | గురువారం 01 మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-



## తెలంగాణ

### టెన్త్ ఫలితాలు విడుదల..

- బాలికలదే పైచేయి ..
- సత్తా చాటిన గురుకులాలు

తెలంగాణలో 2024లోని టెన్త్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు వచ్చిన 9.85 లక్షల మంది విద్యార్థుల్లో 92.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది కంటే ఈ శాతం 1.47 పాయింట్ల మెరుగుదలని సూచిస్తోంది, ఇది విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం చేసిన ప్రగతి చాటుతుంది. ఈ ఫలితాలను తెలంగాణ రాష్ట్ర విద్యామంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు.



## మోదీ అధ్యక్షతన సూపర్ కేబినెట్ భేటీ

### ఆరేళ్ల తర్వాత ఇలాంటి మీటింగ్

ఢిల్లీలో పరిణామాలు వేగంగా జరుగుతున్నాయి. జమ్మూకాశ్మీర్ పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై తీసుకోవాల్సిన చర్యలపై వరస భేటీలు జరుగుతున్నాయి. నిన్నటికి నిన్న దేశ రక్షణ మంత్రితోపాటు త్రివిధ దళాల చీఫ్ ల సమావేశం జరిగిన 24 గంటల్లోనే.. 2025, ఏప్రిల్ 30వ తేదీ మధ్యాహ్నం సూపర్ కేబినెట్ భేటీ జరిగింది.

ఏంటీ సూపర్ కేబినెట్ అంటే.. !

సూపర్ కేబినెట్ అంటే.. మంత్రి వర్గంలోని కీలక శాఖలకు చెందిన మంత్రులు. దీనిన్ని CCPA అని కూడా అంటారు.. అంటే రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ అన్నమాట. ఈ సూపర్ కేబినెట్ మంత్రుల్లో.. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. రోడ్డు రవాణా శాఖ మంత్రి గడ్కరీ, వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయెల్ మాత్రమే ఉంటారు.. మోదీ అధ్యక్షతన సమావేశం అయిన సూపర్ కేబినెట్ భేటీలో.. ఇప్పుడు ఈ మంత్రులు అందరూ పాల్గొన్నారు.


మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత.. సూపర్ కేబినెట్ భేటీ కావటం ఇదే రెండోసారి మాత్రమే. 2019లో పుల్వామాలో మన సైన్యంపై టెర్రరిస్టుల దాడి తర్వాత ఓసారి జరిగింది. మళ్లీ ఆరేళ్ల తర్వాత ఇప్పుడు ఈ సూపర్ కేబినెట్ భేటీ జరుగుతుంది.

## జాతీయ భద్రతా

### సలహా బోర్డు ఛైర్మన్‌గా మాజీ "రా" చీఫ్



### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై బీజేపీ కార్యకర్తల కోడిగుడ్ల దాడి





## కర్రెగుట్టపై

## జెండా పాతిన కేంద్ర బలగాలు

- మావోయిస్టుల కదలికలకు చెక్
- కర్రెగుట్టలపై భద్రతా బలగాల పట్టు
- 9 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో విజయం సాధించిన సీఆర్పీఎఫ్
- నేరుగా కర్రెగుట్ట ప్రాంతానికి చేరుకున్న ఐబీ చీఫ్
- 9 రోజుల పాటు సాగిన ఆపరేషన్‌ను ఐబీ చీఫ్‌కు వివరించిన సీఆర్పీఎఫ్
- డ్రోన్లు, హెలికాప్టర్లతో ఆపరేషన్స్ చేసిన సీఆర్పీఎఫ్

ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న కర్రెగుట్ట అడవి ప్రాంతాల్లో భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ నిర్వహించాయి. తొమ్మిది రోజుల పాటు సాగిన ఈ కీలక ఆపరేషన్‌లో కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) విజయాన్ని సాధించింది. ఈ దాడుల ఉద్దేశ్యం మావోయిస్టుల చొరబాట్లను అరికట్టడమే.

ఆపరేషన్‌లో భాగంగా డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయంతో చేరలేని ప్రాంతాలను గుర్తించి, వివరమైన గాలింపు నిర్వహించారు. భద్రతా దళాలు అడవుల్లోని కీలక ప్రాంతాలను తనిఖీ చేయగా, మావోయిస్టుల పాత గుట్టులు, సొరంగాలు, ఆయుధాల డంపులు వెలికితీశారు. వీటిని నిర్వీర్యం చేయడంలో బలగాలు విజయవంతమయ్యాయి.

ఈ ఆపరేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ స్వయంగా కర్రెగుట్ట ప్రాంతాన్ని సందర్శించారు.

## అన్ని వసతులు అనుభవిస్తూ..

## ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా?

- "ప్రతిపక్షం బాధ్యత మరిస్తే ప్రజాస్వామ్యానికి నష్టం"
- సభకు రాకుండా విమర్శలు ఎలా?
- "విపక్ష నేతలు సభకు రావడం లేదు, ప్రజలను ఎలా నడిపించగలరు?"
- ఫార్మ్ హౌస్‌లో నుంచి విమర్శలు కాదు, సభల ద్వారా చెప్పండి - సీఎం రేవంత్



హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో పదవ తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన మహాత్మ బసవేశ్వర జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన మాట్లాడారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని

## మొన్న హాస్టళ్లకు

## నేడు మెడికల్ కాలేజీలకు తాళాలు..



### ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన మార్పు?: హరీశ్ రావు

కాంగ్రెస్ పాలనో మొన్నటి వరకు సంక్షేమ హాస్టళ్లకు తాళాలు.. నేడు ప్రభుత్వ వైద్య కళాశాలలకు తాళాలు వేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధి మంగళపల్లిలోని మహేశ్వరం ప్రభుత్వ వైద్య కళాశాలకు భవనానికి అద్దె చెల్లించలేదని భవన యజమానులు బిల్డింగ్ కు తాళం వేశారు.

## సీఎస్ గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావు



తెలంగాణ నూతన సీఎస్ గా కే.రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు. శాంతికుమారి నేడు పదవీ విరమణ చేశారు. దీంతో సీఎస్ గా రామకృష్ణారావు బాధ్యతలు చేపట్టారు. 1991 బ్యాచ్ కు చెందిన రామకృష్ణారావు గతంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా పని చేశారు.

## ఏపీలో 2 లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాల శిక్షణ



రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధితో పాటు సాధికారత కల్పించేందుకు యునిసెఫ్ తో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఏపీ ప్రభుత్వం, యూనిసెఫ్ మూడు ప్రధాన యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది.

## నేటిమాట

"జీవితంలో మీరు పడిపోతారు. కానీ మీరు ఎంత త్వరగా లేస్తారో అదే ముఖ్యమైంది."



-అనిల్ కుంబ్లే

## మేనమామ ప్రశంసల కోసమే ఎదురుచూస్తున్నావా హరీష్ రావు..?



మాజీ మంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. హరీష్ నువ్వు బయట చాలా బిరుదులు తెచ్చుకున్నావని, ఒకడు ట్రబుల్ షూటర్ అంటారని, ఇంత పరిజ్ఞానం ఉన్న నువ్వు.. చిన్న లాజిక్ మర్చిపోయావన్నారు జగ్గారెడ్డి. గల్లీ నుండి ఢిల్లీ రాజకీయం వరకు కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనా? బీజేపీ పుట్టకముందే RSS ఉన్నది, అయితే ఈ రెండు పార్టీలు రాజకీయ అవగాహన కలిగి ఉంటాయా? అని హరీష్ రావుపై విమర్శలు చేశారు. ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందా? మతం మీద రాజకీయాలు చేసే బీజేపీని చూసి, అన్ని మతాలు సమానం అనేవి కాంగ్రెస్ ఎందుకు చెబుతోంది? అని ఆయన ప్రశ్నించారు జగ్గారెడ్డి.

## జనాభా లెక్కలకు

### కేంద్రం గ్రీన్ సిగ్నల్

ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నేడు జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వని వైష్ణవ్.. కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. త్వరలోనే దేశ జనాభా లెక్కల కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పేర్కొన్నారు. జనాభా లెక్కలతోపాటే కులగణన కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. సామాజిక వర్గాల వారీగా లెక్కలు చేపట్టాలని కాంగ్రెస్ సహ పలు విపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జనాభా లెక్కలు 2021 లోనే చేపట్టాల్సి ఉండగా.. కరోనా సంక్షోభం వలన వాయిదా వేశారు.




## అందాల పోటీతో స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దు : నారాయణ



హైదరాబాద్ నగరంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అందాల పోటీలు నిర్వహించడం అత్యంత బాధాకరమని, పవిత్రమైన స్త్రీ జన్మను అవమానపరిచే విధంగా నిర్వహించే అందాల పోటీలను వ్యతిరేకించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో నారాయణ మేనకోడలు కావేరి ఫుడ్ ప్రొడక్ట్ షాపు ప్రారంభోత్సవానికి హాజరై షాపును ప్రారంభించారు.

## జాతీయ భద్రతా సలహా బోర్డు చైర్మన్‌గా మాజీ "రా" చీఫ్

జాతీయ భద్రతా సలహా బోర్డును కేంద్రం ప్రభుత్వం పునర్వ్యవస్థీకరిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బోర్డు చైర్మన్‌గా మాజీ రా చీఫ్ అలోక్ జోషిని నియమించింది. అదేవిధంగా బోర్డు సభ్యులుగా సైనిక సేవల నుంచి మాజీ వెస్ట్రన్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, మాంటీ ఖన్నా, ఇక ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి మాజీ ఐపీఎస్ రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, ఐఎఫ్ఎస్ అధికారి వెంకటేశ్ వర్మ లాంటి సీనియర్ రిటైర్డ్ అధికారులు నియమితులయ్యారు.

# అన్ని వసతులు అనుభవిస్తూ.. ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా?

హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో పదవ తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన మహాత్మ బసవేశ్వర జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన మాట్లాడారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటున్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు.

మీరు సభకు రారు.. కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

# మేనమామ ప్రశంసల కోసమే ఎదురుచూస్తున్నావా హరీష్ రావు..?

మాజీ మంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ సీనియార్ నాయకులు జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. హరీష్ నువ్వు బయట చాలా బిరుదులు తెచ్చుకున్నావని, ఒకడు ట్రబుల్ షూటర్ అంటారని, ఇంత పరిజ్ఞానం ఉన్న నువ్వు.. చిన్న లాజిక్ మర్చిపోయావన్నారు జగ్గారెడ్డి. గల్లీ నుండి ఢిల్లీ రాజకీయం వరకు కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనా? బీజేపీ పుట్టకముందే %=ూూ% ఉన్నది, అయితే ఈ రెండు పార్టీలు రాజకీయ అవగాహన కలిగి ఉంటాయా? అని హరీష్ రావుపై విమర్శలు చేశారు. ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందా? మతం మీద రాజకీయాలు చేసే బీజేపీని చూసి, అన్ని మతాలు సమానం అనేవి కాంగ్రెస్ ఎందుకు చెబుతోంది? అని ఆయన ప్రశ్నించారు జగ్గారెడ్డి.


ఇంకా, హరీష్ రావు రాజకీయాలలో ఎక్కువ భాగం యాక్టింగ్ మీద ఆధారపడి ఉంటారని జగ్గారెడ్డి అన్నారు. మీ అంత యాక్టింగ్ మాకు రాదని, ఇంజనీరు, మీరే, మేస్త్రి, మీరే అని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీమీదే మీరు ఆధారపడి పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. %ూాదీజ, ా=ూా% వంటి ప్రాజెక్టులు కట్టినప్పుడు కాంగ్రెస్ నేతలు ఇలాంటి యాక్టింగ్ చేయలేదని, మీరు కాళేశ్వరం దగ్గర మంచం వేసుకుని, మస్తు యాక్టింగ్ చేసారు అని జగ్గారెడ్డి విమర్శించారు. మీరు చేసిన తప్పులు, ఇప్పుడు మాపై నిందలు వేస్తున్నారని, మీరు చేసే పనులలో ఒక తేడా లేకుండా, జనాలు అంగీకరించడానికి మీరు మళ్లీ ప్రయత్నిస్తున్నారు అని జగ్గారెడ్డి ఆరోపించారు.

# జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నేడు జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వని వైష్ణవ్.. కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. త్వరలోనే దేశ జనాభా లెక్కల కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పేర్కొన్నారు. జనాభా లెక్కలతోపాటే కులగణన కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. సామాజిక వర్గాల వారీగా లెక్కలు చేపట్టాలని కాంగ్రెస్ సహ పలు విపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జనాభా లెక్కలు 2021 లోనే చేపట్టాల్సి ఉండగా.. కరోనా సంక్షోభం వలన వాయిదా వేశారు.

అలాగే సిల్చార్–షిల్లాంగ్ కారిడార్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. 166.8కి.మీ మేర రూ.22,864 కోట్లతో కారిడార్ నిర్మాణం చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. అలాగే చెరుకు పంటకు కనీస మద్దతు ధర క్వింటాకు రూ.355 ఎఫ్ఆర్‌పీ పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అసోం–మేఘాలయ మధ్య కొత్త హైవే నిర్మాణానికి కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# టీజీపీఎస్సీ గ్రూప్-1 అంశం.. సింగిల్ బెంచ్ ఉత్తర్వుల రద్దుకు సీజే ధర్మాసనం 'నో'



తెలంగాణలో గ్రూప్–1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల..

తెలంగాణలో 2024లోని టెన్త్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు వచ్చిన 9.85 లక్షల మంది విద్యార్థుల్లో 92.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది కంటే ఈ శాతం 1.47 పాయింట్ల మెరుగుదలని సూచిస్తోంది, ఇది విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం చేసిన ప్రగతి చాటుతుంది. ఈ ఫలితాలను తెలంగాణ రాష్ట్ర విద్యామంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 5,07,107 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వీరిలో రెగ్యులర్ , ప్రైవేట్ అభ్యర్థులు ఉన్నారు. విడుదలైన ఫలితాల ప్రకారం, రెగ్యులర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 92.78 శాతంగా నమోదైంది. ఇది గత ఏడాది నమోదైన 91.31 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల, దాదాపు 1.47 శాతం అధికం.

ఫలితాల వివరాల్లోకి వెళితే, ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈసారి కూడా బాలికలు తమ ఆధిపత్యాన్ని నిలుపుకున్నారు. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధిస్తే, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణతతో వారిని అధిగమించారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలికల ఉత్తీర్ణత శాతం బాలుర కంటే 2.94 శాతం అధికంగా ఉండటం విశేషం. ఇక ప్రైవేట్ విద్యార్థుల విషయానికి వస్తే, వారి మొత్తం ఉత్తీర్ణత శాతం 57.22 శాతంగా ఉంది. ఇక్కడ కూడా బాలికలే పైచేయి సాధించారు. ప్రైవేట్ బాలురు 55.14 శాతం ఉత్తీర్ణత సాధిస్తే, బాలికలు 61.70 శాతం ఉత్తీర్ణతతో వారి కంటే 6.56 శాతం అధికంగా రాణించారు.

పాఠశాలల వారీగా ఫలితాలను పరిశీలిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా 4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశాయి. ఇది విద్యా వ్యవస్థలో సానుకూల దృక్పథాన్ని తెలియజేస్తుంది. అయితే, మరోవైపు రెండు పాఠశాలలు మాత్రం ఒక్క విద్యార్థిని కూడా ఉత్తీర్ణత సాధించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

జిల్లాల వారీగా ఫలితాలను విశ్లేషిస్తే, మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అత్యధికంగా 99.29 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ జిల్లా విద్యా రంగంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు ఫలితాలు తెలియజేస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వికారాబాద్ జిల్లా అత్యల్పంగా 73.97 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసింది. ఈ జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రాంతాల మధ్య ఉన్న ఈ వ్యత్యాసాలను తగ్గించడానికి ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.

ఈసారి ఫలితాల్లో గురుకుల పాఠశాలలు తమ సత్తాను మరోసారి చాటాయి. దాదాపు 98.7 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసి, సాధారణ పాఠశాలలకు ఆదర్శంగా నిలిచాయి. క్రమశిక్షణతో కూడిన విద్య, ప్రత్యేక శిక్షణ , నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధన ఈ పాఠశాలల విజయానికి ముఖ్య కారణం. ప్రైవేటు పాఠశాలలు కూడా 94.21 శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలు సాధించాయి. అయితే, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనార్హం. ఈ పాఠశాలల్లో విద్యా సౌకర్యాలు మెరుగుపరచడం, ఉపాధ్యాయుల కొరతను అధిగమించడం , విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా ఫలితాలు మెరుగుపరచవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై బీజేపీ కార్యకర్తల కోడిగుడ్ల దాడి

విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు. ఆ సమయంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి కార్యాలయంలోనే ఉన్నారు. బీజేపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని పోలీసులతో ఆమె వాగ్వాదానికి దిగారు. విజయవాడలో ఉదయం నుంచి నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాజధాని లోని ఉద్దండరాయుని పాలెంలో పర్యటిస్తానని వైఎస్ షర్మిల ముందుగా ప్రకటించారు. దీంతో ఆమె నివాసం వద్ద బుధవారం బందోబస్తు చేసి ఆమెను హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం షర్మిల పోలీసులతో వాగ్వాదానికి దిగి అక్కడి నుంచి విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలో పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న సమయంలో బీజేపీ కార్యకర్తలు అక్కడికి చేరుకొని కార్యాలయం పై కోడిగుడ్లు విసిరారు. దీంతో షర్మిల బయటకి వచ్చి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బిజెపి కార్యకర్తలను ఆ విషయం డిమాండ్ చేశారు. ఈ సమయంలో కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం రోడ్డుపైకి చేరుకుని బైఠాయించారు. ఉద్రిక్తత కొనసాగుతూ ఉంది. లాఠీచార్జి చేసి కార్యకర్తలను చెదరగొట్టారు. షర్మిల ఆందోళన కొనసాగుతూ ఉంది.

## మొన్న హాస్టళ్లకు నేడు మెడికల్ కాలేజీలకు తాళాలు.. ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన మార్పు?: హరీశ్ రావు

కాంగ్రెస్ పాలనో మొన్నటి వరకు సంక్షేమ హాస్టళ్లకు తాళాలు.. నేడు ప్రభుత్వ వైద్య కళాశాలలకు తాళాలు వేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధి మంగళపల్లిలోని మహేశ్వరం ప్రభుత్వ వైద్య కళాశాలకు భవనానికి అద్దె చెల్లించలేదని భవన యజమానులు బిల్డింగ్ కు తాళం వేశారు. ఈ ఘటనపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని దుయ్యబట్టారు. కాగా భారత్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో గతేడాది ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించారు. నెలలుగా అద్దె చెల్లించలేదని కళాశాలకు యజమానులు మంగళవారం తాళాలు వేశారు. నిన్న ఉదయం కళాశాలకు వచ్చిన విద్యార్థులు తాళాలు ఉండటం చూసి షాక్ కు గురయ్యారు. అనంతరం ఉన్నతాధికారుల జోక్యం చేసుకుని రెండు రోజుల్లో అద్దె చెల్లిస్తామని నచ్చజెప్పడంతో మళ్లీ తాళాలు తీసినట్లు తెలుస్తోంది.

# అందాల పోటీతో స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దు

### : సీపీఐ నేత నారాయణ

హైదరాబాద్ నగరంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అందాల పోటీలు నిర్వహించడం అత్యంత బాధాకరమని, పవిత్రమైన స్త్రీ జన్మను అవమానపరిచే విధంగా నిర్వహించే అందాల పోటీలను వ్యతిరేకించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో నారాయణ మేనకోడలు కావేరి ఫుడ్ ప్రొడక్ట్ షాపు ప్రారంభోత్సవానికి హాజరై షాపును ప్రారంభించారు.

ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. మా మేనకోడలు సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి పదిమందికి సేవ చేయాలని సంకల్పంతో స్వయం ఉపాధిని ఎంచుకోవడం జరిగిందన్నారు. పదిమందికి జీవనాధారం కల్పించడానికి ప్రయత్నించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సింగపూర్ నుంచి వచ్చి స్వశక్తితో ఎదగాలనే ఆలోచన స్త్రీ జాతి అందరికీ ఆదర్శం అన్నారు. కానీ హైదరాబాద్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్త్రీ జాతిని అవమాన పరుస్తూ అందాల పోటీలు నిర్వహించడం చూస్తుంటే ఆడవాళ్లను బజారులో పెట్టి అమ్మే పద్ధతిలో ఉందన్నారు. అందాల పోటీలు అంటే అర్థం ఏంది స్త్రీ జాతిని నడిరోడ్డులో పెట్టి వేలం వేయడమా? అది పద్ధతి కాదు బతకడం అంటే స్వయం శక్తితో బతకాలని.. దానికి అనుగుణంగా ప్రభుత్వాలు స్త్రీలకు స్వేచ్ఛను అందించాలని సూచించారు. అందాల పోటీలు నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి లేదని గొప్పగా 25 కోట్లు ఖర్చు పెడుతున్నానని చెప్పడం అత్యంత పవిత్రమైన స్త్రీ జాతిని మరింత అవమానించడమేనన్నారు. నా మేనకోడలు పావని కూడా అందాల పోటీలు పెడితే ఫస్ట్ వస్తుందని చలోక్తి విసిరారు. అలా కాకుండా ఇలా స్వయం శక్తితో బతకాలని బతకడానికి ముందుకు వచ్చిన తన మేనకోడలు పావనిని అభినందించారు. ఈ సమావేశంలో కావేరి ఫుడ్ ప్రొడక్ట్ యండి పావని, సునీల్ పాల్గొన్నారు.

# కర్రెగుట్టపై జెండా పాతిన కేంద్ర బలగాలు మావోయిస్టుల కదలికలకు చెక్

ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న కర్రెగుట్ట అడవి ప్రాంతాల్లో భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ నిర్వహించాయి. తొమ్మిది రోజుల పాటు సాగిన ఈ కీలక ఆపరేషన్‌లో కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) విజయాన్ని సాధించింది. ఈ దాడుల ఉద్దేశ్యం మావోయిస్టుల చొరబాట్లను అరికట్టడమే.

ఆపరేషన్‌లో భాగంగా డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయంతో చేరలేని ప్రాంతాలను గుర్తించి, వివరమైన గాలింపు నిర్వహించారు. భద్రతా దళాలు అడవుల్లోని కీలక ప్రాంతాలను తనిఖీ చేయగా, మావోయిస్టుల పాత గుట్టులు, సొరంగాలు, ఆయుధాల డంపులు వెలికితీశారు. వీటిని నిర్వీర్యం చేయడంలో బలగాలు విజయవంతమయ్యాయి.

ఈ ఆపరేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ స్వయంగా కర్రెగుట్ట ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ జరిగిన చర్యల వివరాలను సీఆర్పీఎఫ్ అధికారులు ఆయనకు వివరించారు.

ఆపరేషన్ అనంతరం, భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కర్రెగుట్ట ప్రాంతంలో శాశ్వత బేస్ క్యాంప్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇది ఛత్తీస్‌గఢ్ మరియు తెలంగాణ మధ్య సరిహద్దులో భద్రతను పటిష్టం చేయడంలో కీలకంగా నిలవనుంది.

తొమ్మిది రోజులపాటు పనిచేసిన బృందాన్ని వెనక్కి పంపించి, కొత్త దళాన్ని నియమించారు. భవిష్యత్తులో మావోయిస్టుల కదలికలపై కఠిన పర్యవేక్షణ కొనసాగించేందుకు ఇది వ్యూహాత్మక అడుగు అని భద్రతా అధికారులు తెలిపారు.

# మోదీ అధ్యక్షతన సూపర్ కేబినెట్ భేటీ : ఆరేళ్ల తర్వాత ఇలాంటి మీటింగ్

**మొదటి పేజీ తరువాయి**

పహల్గాంలో టూరిస్టులపై టెర్రరిస్టుల నరమేధం తర్వాత.. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్, పాకిస్తాన్ పై యుద్ధ మేఘాలు కమ్ముకున్న సమయంలో.. ఈ సూపర్ కేబినెట్ భేటీ జరగటం అనేది అందరిలో ఆసక్తి రేపుతోంది.

పాకిస్తాన్ పై యుద్ధం ప్రారంభిస్తే.. తీసుకోవాల్సిన చర్యలు ఏంటీ.. యుద్ధం సమయంలో ఆర్థిక, వాణిజ్యం, శాంతిభద్రతలు, రవాణా వ్యవస్థకు సంబంధించిన అన్ని అంశాలను.. ఈ కీలక మంత్రులతో చర్చించారు ప్రధాని మోదీ.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో యుద్ధం చేయాల్సి వస్తే.. టెర్రరిస్టులను అంతం చేయటానికి యుద్ధానికి దిగితే ఎదురయ్యే సమస్యలు ఏంటీ.. ఆర్థిక వ్యవహారాలపైనా ఈ సూపర్ కేబినెట్ లో చర్చ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.

పహల్గాంలో టెర్రరిస్టుల దాడి తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు ప్రధాని మోదీ.. భారత ఆర్మీ సైతం ఏ క్షణమైనా దాడులకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇలాంటి పరిస్థితుల్లోనే సూపర్ కేబినెట్.. *CCPA*.. దేశ అత్యున్నత రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ కావటం దేశ ప్రజల్లో ఉత్కంఠ రేపుతోంది. సూపర్ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అంటే చాలు.. ఇక యుద్ధం మొదలైనట్లే.. అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని చెప్పటమే అంటున్నారు రాజకీయ వ్యవహారాల విశ్లేషకులు.

## గ్రూప్ 1 వివాదం... టీజీపీఎస్సీ కి బండి సంజయ్ లేఖ

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ కు కేంద్రమంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. గ్రూప్ 1 వ్యవహారం పై పూర్తి సమాచారం వారంలోపు అందించాలని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం కు లేఖ రాశారు. గ్రూప్ 1 అభ్యర్థులు లేవనెత్తిన అనుమానాలు, అంశాలను లేఖలో పేర్కొంటూ.. ఆయా విషయాలపై సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. కాగా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల్లో, పేపర్ వాల్యుయేషన్ లో తప్పిదాలు జరిగాయంటూ భారీగా అభ్యర్థులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ అంశంలో జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ పలువురు అభ్యర్థులు బండి సంజయ్ ని కోరగా.. ఈ మేరకు ఆయన టీజీపీఎస్సీ ఛైర్మన్ కు నేడు లేఖ రాశారు. అయితే ఈ లేఖపై ఇప్పటివరకు కమిషన్ గాని, ఛైర్మన్ బుర్రా వెంకటేశం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

# సీఎస్ గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావు

తెలంగాణ నూతన సీఎస్ గా కే.రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు. శాంతికుమారి నేడు పదవీ విరమణ చేశారు. దీంతో సీఎస్ గా రామకృష్ణారావు బాధ్యతలు చేపట్టారు. 1991 బ్యాచ్ కు చెందిన రామకృష్ణారావు గతంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. సుధీర్ఘకాలం ఆర్థిక శాఖలో పనిచేసిన అనుభవం దృష్ట్యా ఆయనను సీఎస్ గా సీఎం రేవంత్ రెడ్డి నియమించినట్టు సమాచారం. కాగా రామకృష్ణారావు వచ్చే ఆగష్టులో పదవీ విరమణ చేయనున్నారు.

ఇక ఇదివరకు సీఎస్ గా బాధ్యతలు నిర్వహించిన శాంతి కుమారికి మరో కీలక బాధ్యతలు అప్పజెప్పింది ప్రభుత్వం. డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల విభాగం వైస్ ఛైర్మన్ గాను, ఎంసీఆర్హెచ్ఆర్డీ జనరల్ డైరెక్టర్ గాను బాధ్యతలు కట్టబెట్టింది.

# ఏపీలో 2 లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాల శిక్షణ

రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధితో పాటు సాధికారత కల్పించేందుకు యునిసెఫ్ తో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఏపీ ప్రభుత్వం, యూనిసెఫ్ మూడు ప్రధాన యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ, యునిసెఫ్ యువాహ్ ప్రతినిధులు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా యునిసెఫ్, ఏపీఎస్ఎస్ డీసీ పరస్పర సహకారంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ , యూత్ హబ్, పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ కార్యక్రమాలను అమలుచేయనున్నారు. ఇంటికో వ్యాపారవేత్త, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ఇవి ఎంతగానో తోడ్పాటును అందించనున్నాయి. యువతలో నవీన ఆవిష్కరణలు, ఇంక్లూజన్, స్థిర జీవనోపాధి అవకాశాలను పెంపొందించనున్నాయి. యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ ద్వారా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యసించే 2 లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉద్యోగ సృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అందించేందుకు యూనిసెఫ్ గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు.

యూత్ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించిన బహుభాషా డిజిటల్ వేదిక ద్వారా యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, వాలంటీర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 సంవత్సరాల మధ్యగల యువతకు ఉచితంగా అంతర్జాతీయ స్థాయిలో డిజిటల్, ప్రొఫెషనల్ నైపుణ్య శిక్షణను అందిస్తారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, యునిసెఫ్ ఏపీ, కర్ణాటక, తెలంగాణ ఫీల్డ్ ఆఫీస్ సీఎఫ్ వో జిలాలిమ్ బిర్హాను టఫెస్సే, ఫీల్డ్ ఆఫీస్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీకృష్ణ మదమంచి, యూనిసెఫ్ ఇండియా అడాలసెంట్ అండ్ యూత్ డెవలప్ మెంట్ స్పెషలిస్ట్ మానస ప్రియా వాసుదేవన్, స్టాక్ హెూల్మ్ డిజిటల్, ఏఐ, స్ట్రాటజీ, ఆఫీస్ ఆఫ్ ఇన్నోవేషన్ కన్సల్ టెంట్ రవితేజ బాలే, ఏపీ కర్ణాటక, తెలంగాణ యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ ఇన్నోవేషన్ కన్సల్ టెంట్స్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం

- కాంగ్రెస్ నాయకుల అనుచరులకు ప్రాధాన్యం
- గుంట భూమి కూడా లేని పేదలు అనర్హులు
- పేద ప్రజలకు ఇవ్వాలని డిమాండ్



మోత్కూర్ 30ఏప్రిల్(క్రాంతి న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ముఖ్య ఉద్దేశం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు భద్రమైన గృహాలు అందించడం అయితే తుంగతుర్తి నియోజకవర్గం మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో ఇటీవల విడుదలైన తొలి విడత లబ్ధిదారులు జాబితాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్హత లేని వ్యక్తులను ఎంపికై ఉండడంతో అసలైన నిరుపేదలకు గృహాకల నెరవేరకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులే ఈ అవినీతికి పాల్పడ్డారని, ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి,భూములున్న,వారికి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని.ఎకరాల భూములున్న వారికి ఇళ్లు కేటాయిస్తున్నారు. గుంట భూమి కూడా లేని పేదలను పట్టించుకోవడం లేదు" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అసలైన అర్హులను నిర్లక్ష్యం చేయడం వల్ల నిజమైన అవసరమైన వారికి తీవ్ర నష్టం జరుగుతుంది. ప్రస్తుత విధానాన్ని కొనసాగిస్తే పథకం అసలు ఉద్దేశం తారుమారు అవుతుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.జిల్లా కలెక్టర్. సంబంధిత.అధికారులు వెంటనే జరుగుతున్న అవకతవకలపై. అర్హులైన వారికి గృహాలు కేటాయించాలని. తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామెల్ ఈ విషయంపై వెంటనే స్పందించి, న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## లిటిల్ హార్ట్స్ డే కేర్ సెంటర్ను ప్రారంభించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

హాసన్ పర్తి,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్):హాసన్పర్తిఎర్రగట్టుగుట్ట జీవక్ హాస్పిటల్ ఎదురుగా గూడూరి రమేష్ గారి లిటిల్ హార్ట్స్ డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర కార్యావర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు వీరితో పాటు వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి,రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, తాళ్ళ శ్యామ్, మట్టెడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దాసరి తిరుమలేష్

ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



మోత్కూర్30ఏప్రిల్(క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని సదర్శపురం మోత్కూర్ ఎమ్మార్వో ఉపేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుల వివక్ష చూపినట్లయితే చట్టరీత్యా కేసులు ఎదుర్కొంటారని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహనా కల్పించుకోవాలని, ఎస్సి ఎస్టీలు వారి పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల్లోకి వస్తే వారిని పదే పదే తిప్పించుకొని వారిని ఇబ్బందులకు గురించేయ్యొద్దని న్యాయమైన పనులు వెంటనే చెయ్యాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో A.S.W.O రాజాలు బాయ్ మోత్కూర్, మెడికల్ ఆఫీసర్ హేమంత్, ri సుమన్, అగ్రికల్చర్ ఆఫీసర్ అశోక్, హెడ్ కానిస్టేబుల్, గ్రామపంచాయతీ సిబ్బంది సూరారం భాస్కర్, ఆశవర్కర్లు, గ్రామస్తులు సమ్మయ్య, పరమేష్, మహేష్, చెన్నయ్య, యాదయ్య తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ఎస్ ఆర్ డిజి స్కూల్ ప్రభంజనం



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో కొత్తగూడెంలోని ఎస్ ఆర్ డిజి పాఠశాల ఉత్తమమైన ఫలితాలతో ప్రభంజనాన్ని సృష్టించింది. శివ చరణ్, మణి వర్ధన్ 584, భార్గవ్ 571, రిత్విక, ప్రసన్న గాయత్రి 570, మధుశ్రీ 569, నైతిక్ 561, శ్రావణి 554, మార్కులతో,

37 మంది విద్యార్థులకు 500 ఆపై మార్కులతో ప్రభంజనాన్ని సృష్టించింది. తెలుగు 99, హిందీ 98, ఇంగ్లీష్ 99, మాథ్స్ 100, సైన్స్ 98, సోషల్ 97 అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో గొప్ప ర్యాంకులను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్ వరద రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి , సీఈవో సురేందర్ రెడ్డి , సి జెడ్ ఐ మనోజ్ చౌదరి, డీజీఎం లక్ష్మణరావు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వై సతీష్ మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదల అహర్నిశలు విద్యార్థుల కోసం తపించే ఉపాధ్యాయ బృందం అలాగే విద్యార్థుల యొక్క అంకుటిత దీక్షతో అత్యుత్తమ ఫలితాలను అత్యధిక పాస్ పర్సంటేజ్ తో విజయాన్ని సాధించడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిరుమల్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మడిపెల్లి మల్లేష్ పట్టుదలతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవతో ఎట్టకేలకు మోడల్ స్కూల్ కు వెళ్లే రోడ్డుకు మోక్షం

రామగుండం,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పీకే రామయ్య కాలనీ నుండి లింగాపూర్ మోడల్ స్కూల్ కు వెళ్లే దారి కొన్ని కారణాల వలన రోడ్డు వేయకుండా



గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మడల్ స్కూలుకు వెళ్లే విద్యార్థులు బస్సు లు మరియు ఆటోలు అటుగా లింగాపూర్ గ్రామానికి మరియు రావడం కు వెళ్లే ప్రజలకు రవాణా చెయ్యాలి అంటే కత్తిమీద సామ్ లాగా ఉండేది వర్షాకాలంలో అయితే వర్ణాతీతం రోడ్డు గుంతలుగా మాడడంతో విద్యార్థులు మరియు అటుగా వెళ్లే వాహనదారులు చాలా ఇబ్బంది పడేవారు అనేకమంది ప్రమాదాలకు గురై గాయాలపాలైన సందర్భాలు కూడా ఉన్నాయి ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు వేయకుండా ఆటంకాలు కలిగిన మోడల్ స్కూల్ కు వెళ్లే రోడ్డు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవతో మోడల్ స్కూల్ కు వెళ్ళె రోడ్డు పనులు ప్రారంభం అయినాయి ఎన్ టి పి సి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అసిఫ్ పాషా మరియు మడిపెల్లి మల్లేష్,ముచ్చకుర్తి రమేష్ రోడ్డు పనులను పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు పనులు తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు ఆ రోడ్డు ఇక కాదని అటుగా వెళ్లే మాడల్ స్కూల్ పిల్లలు ప్రజలు నిరుత్సాహంగా ఉన్న పరిస్థితుల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవ తీసుకొని బడ్జెట్ కేటాయించి రోడ్డు వేసేలా ఆదేశాలు ఇచ్చినందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ప్రజలందరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా తెలిపారు

## పదవ తరగతి ఫలితములలో సెంట్ మేరీ హై స్కూల్ గణ విజయం సాధిచారు

హాసన్ పర్తి :30ఏప్రిల్ (క్రాంతిన్యూస్ )హాసన్ పర్తి లో సెంట్ మేరీ హై స్కూల్ 600/563 మార్కులతో 100%ఉత్తీర్ణత సాధించిన కాసుల రజిని గంధం పాఠశాల ప్రథమ స్థానం లో నీలిచినాడు. తోమిది మంది విద్యార్థులకు.వీసం ఆదితి రెడ్డి 600/560మార్కులు సాధించి పాఠశాల ప్రిన్సిపాల్ తిరుమల్ రెడ్డి. నారాయణరెడ్డి. గడ్డం వెంకటేశ్వర్లు. కల్పన రెడ్డి. భయ్యా సదానందం. ఎలుక రాజు సదానందం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది

## పదోవ తరగతి ఫలితాలలో ఉతీర్ణులైన విధ్యార్థిని,విధ్యార్థులకు శుభాభినందనలు..




కారేపల్లి,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ముఖ్యంగా వైరా నియోజకవర్గం లో సత్తా చాట్టిన విధ్యార్థిని, విధ్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు-ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క మల్లు గార్ల చే హైదరాబాద్ (రవింద్ర భారతి) లో వెలువడించిన పదోవ తరగతి ఫలితాల లో భాగంగా తెలంగాణ రాష్టం,ప్రత్యేకంగా వైరా నియోజకవర్గం లో ఉత్తీర్ణులైన విధ్యార్థిని,విధ్యార్థులకు వైరా నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ మాళోత్ రాందాస్ నాయక్ గారు శుభాభినందనలు తెలియచేసారు.ఇదే ఉత్తేజంతో భవిష్యత్ కాలంలో ఉన్నత స్థానాలను అదురోహించాలని, తల్లిందండ్రులకు, నడయాడిన నేలకు మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు.ఉత్తీర్ణులు కాలేకపోయిన విధ్యార్థిని,విధ్యార్థులకు దేవుడు మనోధైర్యం కల్పించాలని అకాంక్షించారు

## రేణుకా ఎల్లమ్మ జాతర లో పాల్గొన్న మనాలి ఠాకూర్

రామగుండం ,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):రామగుండం పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ బోనాల మహొత్సవంలోరామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాన్ని సమర్పించారు. స్థానిక మహిళలతో కలిసి ఉత్సాహంగా ఉత్సవంలో పాల్గొన్న మనాలి ఠాకూర్ అమ్మవారి కృపతో ప్రజలపై శాంతి, సంపద, ఆరోగ్యం ప్రసాదించబడాలని ఆకాంక్షించారు.



## సింగరేణి ఆర్ జి వన్ ఆద్వర్యంలో 5 కోట్ల అంతర్గత బీటి రోడ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జి ఎం లలిత్ కుమార్




రామగుండం,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):సింగరేణి ఆర్.జి -1 అద్వర్యంలో అంతర్గత బిటి రోడ్స్ పనులను ప్రారంభించిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం ఏరియా-1 అద్వర్యంలో సింగరేణి సంస్థ ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయి జవహర్ లాల్ నెహ్రు క్రీడా ప్రాంగణం ముందర గల బిటి రోడ్స్ పనులను కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 ద్వారా సుమారు 5 కోట్ల రూపాయలతో 23 కిలో మీటర్ల మేరా గోదావరిఖని అన్ని కాలనిలలో బిటి రోడ్స్ చేపడుతున్నట్లు తెలిపారు. దీనివలన గోదావరిఖని రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని తెలిపారు.

# ఏడాదిలోనే అనేక ఘోరాలు..

## సింహాచలంలో తప్పంతా చంద్రబాబుదే..



క్రాంతిన్యూస్ : చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రాష్ట్రంలో అనేక ఘోరాలు జరుగుతున్నాయని జగన్ మండిపడ్డారు. సింహాచలం ప్రమాదానికి కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. కాంక్రీట్‌తో గోడ నిర్మించాలన్న జ్ఞానం కూడా లేదా అని ప్రశ్నించారు. ఎటువంటి టెండర్లు పిలువకుండానే.. నాణ్యత లేకుండా గోడ కట్టారని ఆరోపించారు. రెండ్రోజుల క్రితమే గోడ పూర్తైందని.. వర్షం కూడా పడిందని.. అయినా, లక్షల మంది భక్తులు వచ్చే ఈ సమయంలో గోడ సమీపంలోకి భక్తులను ఎలా అనుమతించారని నిలదీశారు. సింహాచలం ఆలయ దుర్గటనలో బాధిత కుటుంబాన్ని జగన్ పరామర్శించారు.

## సామాన్య భక్తులను పట్టించుకోరా?

సింహాచలం చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు చనిపోయారని.. ఆనాడు వైకుంఠ ఏకాదశికి తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మరణించారని గుర్తు చేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని ముందే తెలిసి కూడా సరైన ఏర్పాట్లు చేయలేదని మండిపడ్డారు. సామాన్య భక్తులను ఏమాత్రం పట్టించుకోవట్లేదన్నారు.

## రూ. కోటి పరిహారం ఇవ్వాల్సిందే..

గతంలో దేవుడిని కూడా సీఎం చంద్రబాబు రాజకీయాలకు వాడుకున్నారని జగన్ విమర్శించారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని వివాదం చేసి రోడ్డు మీదకు తెచ్చారన్నారు. తిరుమల గోశాలలో గోవులు చనిపోవడం కూడా చూస్తున్నామని చెప్పారు. శ్రీకాకుళం శ్రీకూర్మంలో తాబేలు చనిపోయాయి. కడప, కాసినాయన ఆశ్రమంలో బుల్డోజర్లతో ధ్వంసం చేసారని తెలిపారు. 10 నెలల పాలనలో గుళ్లు, గోపురాలపై జరిగిన పరిస్థితులు దారుణమన్నారు జగన్. ఇటువంటి దుర్ఘటనలు జరిగాక కమిటీలు వేస్తున్నాం, విచారణ చేస్తున్నాం అని చంద్రబాబు చెబుతున్నారని.. కానీ, ఇప్పటి వరకూ ఎవరి మీదైనా యాక్షన్ తీసుకున్నారా? అని జగన్ ప్రశ్నించారు. యాక్షన్ తీసుకోవాల్సి వస్తే.. అది చంద్రబాబు మీదే తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అన్నీ డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే చేస్తున్నారని మండిపడ్డారు. సింహాచలం ఘటనకు బాధ్యులైన వారిపై యాక్షన్ తీసుకోవాలని.. బాధిత కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు వైసీపీ అధినేత జగన్.

మరోవైపు, సింహాచలం ఘటనపై ప్రజాశాంతి అధినేత కేఏ పాల్ సైతం స్పందించారు. ప్రజల దగ్గర నుంచి టిక్కెట్ల రూపంలో వేల కోట్లు సంపాదిస్తున్నారని.. దానిలో కొంచెం ఖర్చు పెట్టి మరమతులు చేయించలేరా? అని పశ్నించారు. ఇప్పుడే ఇలా ఉంటే రాబోవు వర్షా కాలంలో ఎన్ని దేవాలయాలు కూలిపోతాయోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతుంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ఏం చేస్తున్నారని నిలదీశారు కేఏ పాల్.

# ప్రజలు గర్వంగా చెప్పుకొనేలా అమరావతిని నిర్మిస్తాం: సీఎం చంద్రబాబు



అమరావతి,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకొనేలా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎల్లుండి జరిగే అమరావతి పనుల పునఃప్రారంభానికి పెద్ద సంఖ్యలో తరలిరావాని పిలుపునిచ్చారు. ఈ మేరకు తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్‌స్థాయి నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం ఉంటుంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం" అన్నారు.

టీసీఎస్ రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగాలు

"మే 2న అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. రూ.49,040 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. వీటితో పాటు వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐపీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మరో రూ.57,962 కోట్ల మేర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయి. గత పాలకులు మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించింది. ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా.. పది నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం పాటిస్తూ ముందుకు సాగుతాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. అభివృద్ధి అమరావతికే పరిమితం కాదు.. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. విశాఖలో టీసీఎస్ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5వేల కోట్లు పెట్టబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయి" అని చంద్రబాబు నేతలకు తెలిపారు.

'మే'లోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం

సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం పట్ల సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి వెళ్దామనుకుంటే.. భక్తుల దర్శనాలకు అంతరాయం ఏర్పడుతుందనే అమరావతి నుంచి సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని కేవలం ఈ ఘటనకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రబాబు నేతలతో అన్నారు. అలాగే, క్యాడర్‌ని నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ నేతలకు సూచించారు. ప్రభుత్వానికి సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా మూడు పార్టీల నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించనున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కష్టపడే కార్యకర్తలను గుర్తించేందుకు నామినేటెడ్ పదవులు భర్తీ చేసుకున్నామన్నారు. మహానాడు కడపలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఏ ఎన్నిక జరిగినా ఎన్డీయే గెలవాలని నేతలకు సూచించారు. సాక్షి మీడియాలో వస్తోన్న కథనాలపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైకాపా నేతలు చేసేవన్నీ తప్పులేనని.. ఆ పార్టీ చేసినన్ని తప్పులు మరెవరూ చేయలేదని మండిపడ్డారు. ఆ పత్రికలో ప్రచారం చేసినవన్నీ అసత్యాలేనని అసహనం వ్యక్తం చేశారు.

# గాలిలో పల్టీలు కొట్టిన కారు

### కారు తుక్కు తుక్కు..

### స్పాట్‌లోనే ఆరుగురు

క్రాంతిన్యూస్ : నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పొతిరెడ్డిపాలెం వద్ద ఓ ఇంట్లోకి కారు దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆ ఇంట్లో నివసిస్తున్న వెంకట రమణయ్య (50) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వైద్య విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో అక్కడి స్థానికులు పోలీసులు, 108 వాహనానికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను నెల్లూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

అయితే నెల్లూరులోని నారాయణా మెడికల్ కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల తమ స్నేహితుడి నిశ్చితార్థంకి వెళ్లి వస్తుండగా.. దారిలో అక్కడి స్థానికులు చెప్పిన విధంగా ఆ కారు అతి వేగంగా వస్తుండటంతో ఆ కారుకి ఏదో అడ్డు వచ్చింది.. కారును సైడుకు తీసుకెళ్లడంతో అక్కడే పక్కన ఉన్న రాయి మీదకు అతి వేగంతో దూసుకెళ్లిన కారు దానికి ఎదురుగా ఉన్న షాపు ఇళ్లు కలిసి ఉండటంతో నేరుగా అక్కడికి వెళ్లి ఢీకోట్టడం జరిగింది.

నెల్లూరులో చికిత్స పొందుతూ ఐదుగురు వైద్య విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిరు. మృతులను జీవన్, విఘ్నేష్, నరేష్, అభిసాయి, అభిషేక్‌గా గుర్తించారు. వీరితో పాటు అక్కడే ఇంట్లో ఉన్న వ్యక్తి కూడా అక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో విద్యార్థి మౌనిత్ రెడ్డి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ముఖ్యంగా డ్రైవింగ్ చేసేవారు జాగ్రత్తగా ఉండాలి.. అలాగే విద్యార్థులు అయితే వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వకూడదు. దీంతో వారు తొందరపాటుతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కావున తల్లిదండ్రులు విద్యార్థులకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరిక.. జారీ చేస్తున్నారు.



# షర్మిలపై కోడిగుడ్లతో దాడి.. విజయవాడలో హైటెన్షన్

క్రాంతిన్యూస్ : బెజవాడలో హైటెన్షన్. ఆంధ్రరత్నా భవన్‌లో అలజడి. ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల టార్గెట్‌గా కోడిగుడ్లు, టమోటాలు విసిరారు బీజేపీ కార్యకర్తులు. షర్మిల మీదకు ట్యూబ్‌లైట్ కూడా విసిరారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గంట పాటు తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది.



**ఉదయం నుంచే హైటెన్షన్**

ఏపీ రాజధాని అమరావతి పున:ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ రానున్నారు. ఆయన రాకకు నిరసనగా కాంగ్రెస్ తరపున నిరసన కార్యక్రమం చేపట్టారు పార్టీ చీఫ్ షర్మిల. ఉద్దండరాయపాలెం వెళ్లి ధర్నా చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అయితే, షర్మిలను ఉదయమే హౌజ్ అరెస్ట్ చేసి.. బయటకు రాకుండా కట్టడి చేశారు పోలీసులు. మధ్యాహ్నం తర్వాత కాంగ్రెస్ కార్యాలయానికి వచ్చిన షర్మిల.. ప్రెస్‌మీట్ పెట్టారు. సరిగ్గా అదే సమయంలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆంధ్రరత్నా భవన్‌పై దాడి చేశారు. కోడిగుడ్లు, టమోటాలను కాంగ్రెస్ భవన్ మీదకు విసిరి నానాహంగామా చేశారు.

### షర్మిలపై ట్యూబ్‌లైట్

దాడి గురించి తెలిసి వైఎస్ షర్మిల.. పార్టీ ఆఫీసు నుంచి బయటకు వచ్చారు. కార్యాలయ ప్రాంగణంలో బైఠాయించి నిరసన తెలిపారు. అదే సమయంలో పక్కనున్న బిల్డింగ్ నుంచి గుర్తి తెలియని వ్యక్తులు ట్యూబ్‌లైట్ విసిరారు. ఆ ట్యూబ్‌లైట్ షర్మిల సమీపంలో పడి పగిలిపోయింది.

### పోలీసుల లాఠీఛార్జ్

బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కాషాయ శ్రేణులు కాంగ్రెస్ భవన్‌లోని దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. గేటుకు అడ్డంగా నిలబడి కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ నేతలను అడ్డుకున్నారు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి.. ఇరు వర్గాలపై లాఠీఛార్జ్ చేశారు. బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు.

### బీజేపీ నేతలదే బాధ్యత

తనపై దాడికి ప్రయత్నించిన వారిపై హత్యాయత్నం కేసు పెట్టాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వమే దీనికి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసుపై దాడికి తెగించిన బీజేపీ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జరిగిన దారుణంపై ఏపీ బీజేపీ నేతలే బాధ్యత తీసుకొవాలన్నారు వైఎస్ షర్మిల. తనపైనే దాడికి ప్రయత్నిస్తే.. రాష్ట్రంలో మహిళలకు ఇంకేం రక్షణ ఉంటుందని ప్రశ్నించారు.

### విశాఖ చందనోత్సవం ఘటనలో

# ఇద్దరు టెక్కీలు మృతి

క్రాంతిన్యూస్ : సింహాచలం చందనోత్సవం ఘటన గురించి కొత్త కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. ఈ ఘటనలో ఓ ఫ్యామిలీకి చెందినవారు నలుగురు మృత్యువాత పడ్డారు. అందులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఇద్దరు ఉన్నారు. టికెట్ల కోసం వచ్చి మృత్యువాత పడ్డారు. తమవారు ఎవరైనా ఉన్నారా తెలుసుకునే పనిలో మరికొందరు ఉన్నారు.

సింహాచలం శ్రీవరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో జరిగిన ఘటన కొన్ని కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. చందనోత్సవం లో స్వామి నిజరూపం చూడాలని చాలామంది భక్తులు భావించారు. కొందరు స్వామి నిజరూపం చూడకముందే ఈ లోకాన్ని విడిచిపెట్టారు. అలాంటి వారిలో విశాఖకు చెందిన ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఉన్నారు.

ఇద్దరు టెక్కీలు మృతి

మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన పిళ్లా ఉమామహేశ్వరరావు, ఆయన భార్య శైలజ ఉన్నారు. ఈ దంపతులకు వివాహం జరిగి మూడేళ్లు అయ్యింది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు. తొలుత హైదరాబాద్‌లో పని చేశారు. వర్క్ ఫ్రం హోమ్ నిమిత్తం ఇంటి నుంచే విధులు నిర్వహించేవారు.

ఉదయం ఆరు గంటలకు దర్శనం పూర్తి చేసుకుని విధులకు హాజరుకావాలని భావించారు. ఎలాగూ ఇంట్లో ఉన్నామని, స్వామి నిజరూప దర్శనం చేసుకుంటే జీవితం బాగుంటుందని భావించారు. అనుకున్నట్లుగానే 300 రూపాయల టికెట్ల కోసం రాత్రి లైన్ కట్టారు ఈ దంపతులు. సాఫీగా సాగిపోతున్న వారి జీవితాలపై విధి కన్నేసింది.



# పహల్గామ్ దాడి.. ఈ లోపాలపై మనం ఎందుకు మాట్లాడుకోవడం లేదు..?



క్రాంతిన్యూస్ :పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు చేశారు, మారణహోమం సృష్టించారు, పాయింట్ బ్లాంక్ నుంచి కిరాతకంగా కాల్చి చంపారు. ఈ దాడినుంచి యావత్ భారత దేశం తేరుకోడానికే కొన్నిరోజుల సమయం పట్టింది. ఈలోగా కేంద్ర ప్రభుత్వం జమ్మూకాశ్మీర్ సహా ఇతర సున్నిత ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేసింది. ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపేందుకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిస్తున్నట్టు ప్రకటించింది. ఉగ్రమురాకు అండదండలు అందిస్తున్న పాకిస్తాన్ ని అష్టదిగ్బంధనం చేసేందుకు ఇతర ప్రయత్నాలు కూడా ప్రారంభించింది. అయితే అసలు ఈ దాడి జరక్కుండా మన ప్రభుత్వం ఎందుకు ఆపలేకపోయింది అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. సోషల్ మీడియాలో కొందరు ఇదే విషయంపై చర్చ మొదలు పెట్టారు.

దాడికి ముందు మనం ఏం చేస్తున్నాం..?

దాడి తర్వాత భారత ప్రభుత్వ ప్రతి స్పందన మనం ఊహించినట్టుగానే ఉంది. ఎక్కడా రాజీ పడకుండా కఠిన నిర్ణయాలు తీసుకుంటూ భారతీయ పౌరులకు భద్రత కల్పించడంలో నిమజ్ఞమైంది. మరి ఇదే సన్నద్ధత దాడికి ముందు ఏమైంది అనేది కొంతమంది ప్రశ్న. పహల్గామ్ దాడిని మనం ఎందుకు ముందుగానే పసిగట్టలేకపోయాం? మన ఇంటెలిజెన్స్ ఎలా ఫెయిల్ అయ్యింది? ఉగ్రవాదులు ఏడాదిగా అక్కడ రెక్కీ నిర్వహిస్తున్నారని కూడా అంటున్నారు. దాడికి కొన్నిరోజుల ముందే ప్లాన్ అమలు చేయాలనుకున్నా వర్షం కారణంగా వెనక్కి తగ్గారని, చివరకు పహల్గామ్ లో తూటాల వర్షం కురిసిందని కూడా అంటున్నారు. ప్లాన్-ఎ, ప్లాన్-బి.. అంటూ ఉగ్రవాదులు అన్నిరకాలుగా అలర్ట్ గా ఉంటే.. మన భారత ఇంటెలిజెన్స్ కి ఏమాత్రం సమాచారం లేకపోవడమేంటి..? అంటే ఆ విషయంలో మనం వైఫల్యం చెందామా..? ఈ ప్రశ్నలే సగటు భారతీయుడిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

నిఘా లోపం ఉందా..?

అప్పుడప్పుడు ఎన్ఐఏ బృందాలు వివిధ రాష్ట్రాల్లో స్లీపర్ సెల్స్ గా ఉన్న కొంతమందిని పట్టుకుంటాయి. అప్పటి వరకు ఇరుగుపొరుగు వారికి కూడా వారికి ఉగ్రవాదులతో సంబంధం ఉన్న విషయం తెలియదు. అలాంటి స్లీపర్ సెల్స్ ని నిఘా వర్గాలు గుర్తించి అరెస్ట్ చేస్తాయి. భారత ఇంటెలిజెన్స్ స్థాయి చూసి మనం ఔరా అనుకుంటాం. అలాంటి సమర్థత ఉన్న నిఘా విభాగం పహల్గామ్ విషయంలో ఎందుకు వెనకపడిందనేది అర్థం కాని విషయం. ఈ ఘటన తర్వాత పర్యాటకులు రికార్డ్ చేసిన రీల్స్, వారి వ్యక్తిగత వీడియోలే ఆధారాలుగా మారడం మరో విశేషం. అసలు అక్కడి సీసీ టీవీ ఫుటేజ్ లు ఇంతవరకు బయటకు రాలేదు. పోనీ సెక్యూరిటీ రీజన్స్ వల్ల వాటిని అధికారులు బయటపెట్టలేదు అనుకుందాం. సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాలను ముందుగానే విశ్లేషించుకుని ఉంటే.. ఉగ్రవాదుల రెక్కీ సమయంలోనే మనం అలర్ట్ అయి ఉండేవాళ్లం. అది ఇక్కడ జరగలేదు. నిఘా వ్యవస్థ మరింత కట్టుదిట్టంగా ఉంటే పహల్గామ్ దాడి జరగి ఉండేది కాదని కొంతమంది నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతున్నారు.

స్థానికుల సహకారం ఉందా..?

ఇక దాడుల విషయంలో స్థానికుల సహకారం కూడా ఎంతోకొంత ఉందనే అనుమానాలున్నాయి. పక్కన బుల్లెట్ల మోత మోగుతున్నా.. కొంతమంది స్థానికులు పట్టించుకోనట్టు ఉండటమే దీనికి కారణం. అలాంటి వారిని ఎన్ఐఏ పిలిపించి విచారణ జరుపుతుందనే కథనాలు కూడా వెలువడుతున్నాయి. కాశ్మీర్ వంటి సున్నిత ప్రదేశంలో వివిధ రాష్ట్రాలనుంచి పర్యాటకులు వచ్చే రద్దీ ప్రాంతాల్లో వారికి సేవలందించే స్థానికులు ఎలాంటివారు అనే విషయాన్ని ముందుగానే నిఘా విభాగం అంచనా వేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. నిత్యం పర్యాటకులతో కిటకిటలాడే ప్రాంతాల్లో కనీసం డ్రోన్లతో అయినా నిఘా పెట్టి ఉంటే ఈ ఘోరం జరగకపోయి ఉండేదని అంటున్నారు.

ఇకనైనా జాగ్రత్త అవసరం..

ఉగ్రవాదుల చొరబాటు కేవలం సరిహద్దు ప్రాంతాలకే పరిమితం కాదు. ఆల్రెడీ దేశంలోకి చొరబడిన ఉగ్రమూకలు ఎక్కడికక్కడ అమాయకుల ప్రాణాలు హరించేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయం పహల్గామ్ దాడితో స్పష్టమైంది. పహల్గామ్ లో పర్యాటకుల వివరాలు అడిగి మరీ పాయింట్ బ్లాంక్ నుంచి వారిని కాల్చి చంపారు. అదే సమయంలో విచక్షణా రహితంగా కాల్పులు జరిగి ఉంటే మరింత ప్రాణ నష్టం జరిగి ఉండేది. ఏదిఏమైనా భారత నిఘా విభాగం మరోసారి ప్రశ్నలు ఎదుర్కోవాల్సి వస్తోంది. దాడి జరిగిన తర్వాత స్పందన బాగుంది కానీ, అసలు దాడి జరక్కుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానికి ఉంది కదా అని అంటున్నారు నెటిజన్లు. ఇలాంటి వాదనను పూర్తిగా సమర్థించలేం, అదే సమయంలో కొట్టిపారేయనూలేం. కానీ పహల్గామ్ ఉదంతం భారత ప్రభుత్వానికి, నిఘా వ్యవస్థకు ఒక పాఠం లాంటిది. దాడి జరిగాక ఉగ్రవాదుల్ని వేటాడి, వెంటాడి మట్టుబెట్టడం కంటే, అసలు దాడి జరక్కుండా అడ్డుకోవడమే అసలైన కర్తవ్యం.

# పోప్ కావాలనుకుంటున్నా.. జోకేసిన డోనాల్డ్ ట్రంప్



క్రాంతిన్యూస్ :అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జోకేశారు. తాను పోప్ కావాలనుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల క్రైస్తవ మత పెద్ద పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూసిన విషయం తెలిసిందే. ఫ్రాన్సిస్ అంత్యక్రియల్లోనూ ట్రంప్ పాల్గొన్నారు. అయితే ఓ టీవీ రిపోర్టర్ వేసిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ తాను పోప్ కావాలనుకుంటున్నానని, అదే తన నెంబర్ వన్ ఛాయిస్ అని పేర్కొన్నారు. పోప్ ఫ్రాన్సిస్ వారుసుడిని మే 7వ తేదీన ప్రారంభంకానున్న కాంక్లేవ్‌లో ఎన్నుకుంటారు. ఏప్రిల్ 26వ తేదీన వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో ఫ్రాన్సిస్ అంత్యక్రియులు జరిగిన విషయం తెలిసిందే.

ఫ్రాన్సిస్ స్థానంలో ఎవర్ని ఎన్నుకుంటారని ట్రంప్‌ను అడగ్గా.. దానికి ఆయన బదులిస్తూ తనకు ఎటువంటి ప్రిఫరెన్స్ లేదని, కానీ కార్డినల్స్ మీటింగ్ జరుగుతోందని, అయితే న్యూయార్క్ కార్డినల్ కూడా రేసులో ఉన్నట్లు ఆయన చెప్పారు. కానీ న్యూయార్క్ కార్డినల్ తిమోదీ డోలన్ ఫ్రంట్ రన్నర్ జాబితాలో లేరని ఓ మీడియా కథనం పేర్కొన్నది. అమెరికా నుంచి ఇంత వరకు పోప్ ఎన్నిక కాలేదని కూడా ఓ నేత వ్యాఖ్యలు చేశారు.

# ఇండియాలో 15 శాతం పడిపోయిన పుత్తడి డిమాండ్: వరల్డ్ గోల్డ్ కౌన్సిల్



క్రాంతిన్యూస్ :ఇండియాలో బంగారం కొనుగోళ్లు పడిపోయాయి. పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు తేలింది. జనవరి-మార్చి త్రైమాసికంలో బంగారానికి సుమారు 15 శాతం డిమాండ్ తగ్గినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రిపోర్టు పేర్కొన్నది. ఆ త్రైమాసికంలో గోల్డ్ సేల్స్ 118.1 టన్నులకు పడిపోయినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం తులం బంగారం ధరి లక్ష వరకు ఉన్నది. డబ్ల్యూజీసీ అంచనాల ప్రకారం ఈ యేడాది బంగారం డిమాండ్ 700 నుంచి 800 టన్నుల వరకు ఉంటుందని భావిస్తున్నారు. వాస్తవానికి ఈ ఏడాదిలో బంగారం ధర 25 శాతం పెరిగింది. 10 గ్రాముల బంగారానికి లక్ష చేరిందన్న గుబులు కొనుగోలుదార్లకు పట్టుకున్నది. అయితే అక్షయ తృతీయ సందర్భంగా బంగారం సేల్స్ బాగున్నట్లు డబ్ల్యూజీసీ ఇండియా సీఈవో సచిన్ జైన్ తెలిపారు. పుత్తడి ధర పెరగడంతో కొందరు దాన్ని కొనేందుకు వెనుకాడుద్తున్నారు.

# 'పది'లో పెరిగిన ఉత్తీర్ణత



క్రాంతిన్యూస్ :పదో తరగతిలో జిల్లా ఉత్తమ ఫలితాలను సాధించింది. 97.9 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో జిల్లా ఆరో స్థానంలో నిలిచింది. గత సంవత్సరం 96.65 శాతం ఉత్తీర్ణత సాధించి ఏడో స్థానంలో నిలిచింది. గతంతో పోలిస్తే ఈసారి 1.25 ఉత్తీర్ణత శాతం పెరిగింది. జిల్లాలో ఈ సంవత్సరం 12,508 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 12,245 మంది ఉత్తీర్ణులయ్యారు. 263 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఉత్తీర్ణత సాధించిన రెగ్యులర్ విద్యార్థుల్లో 6,451 బాలురు, 5,794 మంది బాలికలు ఉన్నారు. పరీక్షలకు 6,616 మంది బాలురు హాజరుకాగా 6,451 మంది పాస్ అయ్యారు. 5,892 మంది బాలికలు పరీక్షలు రాయగా వారిలో 5,794మంది ఉత్తీర్ణులయ్యారు. 165 మంది బాలురు, 98 మంది బాలికలు ఫెయిలయ్యారు. 2018-19 విద్యాసంవత్సరంలో 98.38 శాతం ఉత్తీర్ణత నమోదు చేసుకొని జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది ఆ తర్వాత 2019-20, 2020-21 విద్యాసంవత్సరాల్లో కొవిడ్ కారణంగా పరీక్షలు నిర్వహించకుండానే విద్యార్థులందరిని పాస్ చేయడంతో 100శాతం ఉతీర్ణత నమోదైంది. 2021-22 విద్యాసంవత్సరంలో 93.34 శాతం మంది విద్యార్థులు పాస్ అయ్యారు. 2022-23లో 1.68 శాతం మంది ఎక్కువగా ఉత్తీర్ణులు కావడంతో ఉత్తీర్ణతశాతం 95కి చేరింది. 2023-24లో 96.65శాతంగా పాస్ పర్సంటేజీ నమోదైంది. జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల పాఠశాలల ఫలితాలు...

ఉమ్మడి జిల్లా పరిధిలో 25 మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు ఉండగా వాటిలో 1614 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 1607 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 99.56 శాతం ఫలితాలను సాధించారు. వేములవాడ బాలికల పాఠశాల నుంచి పరీక్ష రాసిన ఎ శివాని 600 మార్కులకుగాను 590 సాధించి జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల విద్యార్థుల్లో మొదటి స్థానంలో నిలిచింది.

# కవ్వింపుల వేళ.. పాక్ సైన్యానికి భారత్ వార్నింగ్



క్రాంతిన్యూస్ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్, భారత్‌కు చెందిన మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరళ్లు హాట్‌లైన్‌లో మాట్లాడుకున్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ పాక్ సైన్యం కాల్పులకు పాల్పడుతున్న విషయాన్ని ప్రస్తావించిన భారత్.. దాయాది దేశాన్ని హెచ్చరించినట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి.

పీవోకేకు విమాన సర్వీసులు రద్దు

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. దీంతో సరిహద్దు ప్రజలు అప్రమత్తమవుతున్నారు. ఇదే సమయంలో పాకిస్థాన్‌కూడా భద్రతాపరంగా పలు చర్యలు తీసుకుంటోంది. తాజాగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్గిత్, స్కర్దు తదితర ప్రాంతాలకు విమాన సర్వీసులను పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌రద్దు చేసింది.

సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ పాకిస్థాన్ కూడా గగనతలాన్ని నిఘాను ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే లాహోర్, కరాచీ నుంచి పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని స్కర్దు, గిల్గిత్‌కు నడిచే విమాన సర్వీసులను పీఐఏ నిలిపివేసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకొని ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. వీటితోపాటు స్థానికంగా అన్ని విమానాశ్రయాలకు హై అలర్ట్ ప్రకటించినట్లు సమాచారం.

# కిడ్నీ క్యాన్సర్ ఉంటే శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలు

హెల్త్ న్యూస్,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ) :శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కిడ్నీలు శరీరంలో అనేక ముఖ్యమైన విధుల్ని నిర్వహిస్తాయి. రక్తాన్ని క్లీన్ చేయడం, శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్లు తొలగించడం, అదనపు ద్రవాల్ని ఫిల్టర్ చేయడం లాంటి పనుల్ని కిడ్నీలు నిర్వహిస్తాయి. అంతేకాకుండా మూత్రపిండాలు రక్తపోటును నియంత్రించడంలో, ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేయడంలో, ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేయడంలో, ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సాయపడతాయి.

ఎంతో కీలకమైన కిడ్నీలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. అయితే, వేగంగా మారుతున్న జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వల్ల మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదముంది.



మూత్రపిండాల సంబంధిత సమస్యల్ని గుర్తించే సమయానికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ఇక, ఈ రోజుల్లో కిడ్నీ క్యాన్సర్ ప్రమాదం కూడా ఎక్కువై పోయింది. కిడ్నీ క్యాన్సర్‌ను వైద్య పరిభాషలో రీనల్ సెల్ కార్సినోమా అంటారు. ఈ వ్యాధి యొక్క అతిపెద్ద సవాలు ఏంటంటే, ప్రారంభ దశలో దీని లక్షణాలు చాలా తేలికగా ఉంటాయి లేదా అస్సలు కనిపించవు. అందుకే దీనిని 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తారు. అందుకే కొన్ని సంకేతాల్ని గుర్తించడం చాలా ముఖ్యం. ఆ సంకేతాలు లేదా లక్షణాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

మూత్రంలో రక్తం (హెమటురియా)

?మూత్ర విసర్జన సమయంలో మూత్రం గులాబీ లేదా లేత ఎరుపు రంగులో ఉంటే ఆ లక్షణం కిడ్నీ క్యాన్సర్‌కు మొదటి సంకేతం కవాచ్చు. అయితే, కొన్నిసార్లు ఇది ఇన్ఫెక్షన్ వంటి ఇతర కారణాల వల్ల కూడా రావచ్చు. అయితే, పదే పదే మూత్రం రంగు మారితే మాత్రం అలర్ట్ అవ్వాల్సిందే. నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదం జరుగుతుంది. అందుకే మూత్రంలో రక్తం కనిపిస్తే అలసత్వం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

కడుపులో లేదా నడుము దగ్గర గడ్డలు

కడుపులో లేదా నడుము దగ్గర ఏదైనా భాగంలో గట్టిగా గడ్డల్లా ఉంటే ఆ లక్షణం కూడా కిడ్నీ క్యాన్సర్‌కు సంకేతం కావచ్చు. ఈ గడ్డలు కాలక్రమేణా పెరిగితే చాలా ప్రమాదం. అందుకే కడుపు లేదా నడుము దగ్గర ఏదైనా గట్టిగా గడ్డల్లా అనిపిస్తే మీరు నిర్లక్ష్యం చేయకండి. వెంటనే వైద్యుణ్ని సంప్రదించి తగిన సలహా తీసుకోండి. ఈ లక్షణాలు సాధారణంగా వ్యాధి ముదిరిన తర్వాత కనిపిస్తాయి.

నడుము నొప్పి


కిడ్నీ క్యాన్సర్ ఉంటే గజ్జల్లో లేదా వీపు వైపున నిరంతర, అసాధారణ నొప్పి చాలా రోజుల పాటు కొనసాగుతుంది. ఇది సాధారణ నొప్పి కంటే చాలా భిన్నంగా ఉంటుంది. ఒక్కోసారి ఈ నొప్పిని తట్టుకోలేరు. ఈ లక్షణం కిడ్నీ క్యాన్సర్‌కి సంకేతం కావచ్చు. ముఖ్యంగా నొప్పి గుచ్చుతున్నట్లుగా తీవ్రంగా ఉంటే జాగ్రత్త. ఒక్కోసారి విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా ఈ నొప్పి తగ్గకపోవచ్చు. పదే పదే ఈ లక్షణం కనపడితే వెంటనే అలర్ట్ అవ్వండి. వైద్యుణ్ని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోండి.

బరువు తగ్గడం, ఆకలిగా అనిపించకపోవడం

ఎటువంటి కారణం లేకుండా ఆకస్మాత్తుగా బరువు తగ్గితే అలర్ట్ అవ్వండి. అంతేకాకుండా ఏదైనా తినాలనిపించకపోవడం, ఆకలి లేకపోవడం కూడా మంచి లక్షణాలు కావు. ఈ సంకేతాలు శరీరంలో ఏదైనా తీవ్రమైన వ్యాధికి సంకేతం కావచ్చు. మూత్రపిండాల క్యాన్సర్ సమయంలో కూడా ఈ లక్షణాలు కనిపిస్తాయి. అందుకే వీటిని నిర్లక్ష్యం చేయకండి. వెంటనే వైద్యుణ్ని సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

విపరీతమైన అలసట, రక్తహీనత

మూత్రపిండాలు రక్తాన్ని ఫిల్టర్ చేయడంతో పాటు శరీరంలో ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి చేయడంలో సాయపడతాయి. అయితే, కిడ్నీ క్యాన్సర్ ఉంటే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. దీని వల్ల రక్తహీనత, తీవ్రమైన అలసట సంభవించవచ్చు. ఈ అలసట సాధారణం కన్నా భిన్నంగా ఉంటుంది. మీరు ఏ పని లేదా శారీరక శ్రమ చేయకపోయినా అలసట, బలహీనత అనిపిస్తే అలర్ట్ అవ్వండి. నిద్ర పోయిన తర్వాత కూడా అలసట అనిపిస్తుంది. ఈ లక్షణాలు పదే పదే కనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వండి.





తరచుగా జ్వరం

మీకు పదే పదే జ్వరం రావడం, వచ్చిన జ్వరం ఎక్కువ కాలం ఉండటం, జ్వరంతో పాటు ఫ్లూ లాంటి లక్షణాలు ఉంటే అది కిడ్నీ క్యాన్సర్‌కు సంకేతం కావచ్చు. ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం వద్దు. పూర్తి పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ఈ లక్షణాలన్నీ ప్రారంభ దశలో కనిపిస్తాయి. మూత్రపిండాల క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తే.. రోగికి రక్తంతో కూడిన దగ్గు, నిరంతర ఎముకల నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిస్తాయి.

# శరీరంలో కొన్ని భాగాల్లో నొప్పి వస్తే మహిళలు చాలా జాగ్రత్త పడాలి

హెల్త్ న్యూస్,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ) :ఈ రోజుల్లో థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య ఎక్కువవుతోంది. ముఖ్యంగా మహిళల్లో థైరాయిడ్ సమస్య వేగంగా పెరుగుతుంది. థైరాయిడ్ అనేది సీతాకోక చిలుక ఆకారంలో కంఠం వద్ద ఉండే ఒక ఎండోక్రైన్ గ్లాండ్. ఇది థైరాక్సిన్ అనే థైరాయిడ్ హార్మోన్‌ని విడుదల చేయడం ద్వారా బాడీలో అనేక మెటబాలిక్ ప్రాసెస్‌లని ప్రభావితం చేస్తుంది. అయితే, తగినంత థైరాయిడ్ హార్మోన్ విడుదల కాకపోవడం వల్ల



(హైపోథారియిడిజం), అవసరమైన దాని కన్నా ఎక్కువగా థైరాయిడ్ విడుదల కావడం (థైరోటాక్సికోసిస్), థైరాయిడ్ స్వెల్లింగ్ (గాయిటర్), థైరాయిడ్ ట్యూమర్స్, థైరాయిడ్ క్యాన్సర్స్ వంటి అనేక సమస్యలు వస్తున్నాయి.

హైపోథైరాయిడిజం, హైపర్‌థైరాయిడిజం అనేవి చాకా కామన్‌గా ఉండే థైరాయిడ్ డిసార్డర్స్. ఇక, శరీరంలో థైరాయిడ్ పెరిగనప్పుడు అనేక లక్షణాలు కనిపిస్తాయి. మహిళలు తరచుగా ఈ లక్షణాలు అంతగా పట్టించుకోరు. థైరాయిడ్ పెరిగినప్పుడు శరీరంలో అనేక భాగాల్లో నొప్పి వస్తుంది. కొన్ని భాగాల్లో నొప్పిని అసలు నిర్లక్ష్యం చేయకూడదు. థైరాయిడ్ పెరిగినప్పుడు మహిళల శరీరంలో ఏ భాగాల్లో నొప్పి వస్తుంది, ఎలాంటి లక్షణాలు ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం.

సాధారణంగా కనిపించే లక్షణాలు

- బరువు పెరగడం
- ఎక్కువ సేపు నీరసంగా అనిపించడం
- చలిగా అనిపించడం
- స్కిన్ పొడిబారిపోవడం
- పీరియడ్స్ ఇర్రెగ్యులారిటీ
- సబ్‌ఫెర్టిలిటీ

అయితే, థైరాయిడ్ పెరిగినప్పుడు మహిళల శరీరంలో కొన్ని భాగాల్లో నొప్పి ఎక్కువ వస్తుంది. వాటి గురించి తెలుసుకుందాం..

మెడ నొప్పి

మహిళల్లో థైరాయిడ్ పెరిగినప్పుడు మెడ చుట్టూ తీవ్రమైన నొప్పి ఉండవచ్చు. థైరాయిడ్ పెరిగినప్పుడు మెడ నొప్పి కూడా గణనీయంగా పెరుగుతుంది. అంతేకాకుండా మెడలో వాపు కూడా కనపిస్తుంది. ఈ లక్షణం పదే పదే కనిపిస్తూ ఉంటే నిర్లక్ష్యం చేయకండి. డాక్టర్‌ని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

కీళ్లు, కండరాల నొప్పి

సాధారణంగా మహిళలకు వయసు పెరిగే కొద్దీ.. కీళ్లు, కండరాల నొప్పులు రావడం సహజం అయితే, శరీరంలో థైరాయిడ్ స్థాయిలు పెరిగితే.. కీళ్లు, కండరాల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. హైపోథైరాయిడిజమ్‌లో జీవక్రియ నెమ్మదిస్తుంది, దీంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్లు, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. కాళ్లలో నొప్పి పెరగడం వల్ల, కొన్నిసార్లు నడవడం కష్టం అవుతుంది. అరికాళ్ళలో మంట సమస్య కూడా ఉంది. కాళ్ళ నొప్పిని ఎక్కువ కాలం విస్మరించకూడదు, అది థైరాయిడ్ లక్షణం కావచ్చు.

చెవి నొప్పి


థైరాయిడ్ సమస్య వల్ల చెవి నొప్పి కూడా రావచ్చు. చెవి నొప్పి దవడ వరకు వ్యాపించవచ్చు. తరచుగా మహిళల్లో చెవి నొప్పి వస్తుంటే లైట్ తీసుకోకూడదు. చెవి నొప్పిని నిర్లక్ష్యం చేయకుండా వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించండి.


తిమ్మిరిజి

థైరాయిడ్ పెరిగినప్పుడు కండరాల నొప్పితో పాటు తిమ్మిరి, జలదరింపు వంటి అనుభూతిని కూడా అనుభవించవచ్చు. కాళ్లలో తిమ్మిరి, జలదరింపు వంటి లక్షణాలు పదే పదే కనిపిస్తే నిర్లక్ష్యం చేయవచ్చు. అది థైరాయిడ్ లక్షణం కావచ్చు.

గుండె సమస్యలు కూడా వస్తాయి

హైపోథైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె సమస్యలకు దారితీస్తాయి. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నీరసం ఆవహిస్తుంటుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుంది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీస్తుంది.? ఈ లక్షణాలు పదే పదే కనిపిస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.







# అజారుద్దీన్ పేరు తొలగించొద్దు.. హెచ్‌సీఏకు షాకిచ్చిన హైకోర్ట్

స్పోర్ట్స్ న్యూస్,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ) : ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోని నార్త్ స్టాండ్స్‌కు ఉన్న అజారుద్దీన్ పేరు తొలగించాలని గత వారం హెచ్‌సీఏ అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, తన పేరును తొలగించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో అజారుద్దీన్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అజారుద్దీన్



పిటిషన్ పై మంగళవారం విచారణ చేపట్టి, తాము తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హెచ్‌సీఏను హైకోర్టు ఆదేశించింది. రెండు దశాబ్దాల పాటుగా క్రికెటర్‌గా భారత జట్టుకు సేవలందించానని, అంబుడ్స్‌మన్ ఆదేశాలపై స్టే ఇవ్వాలని ఆయన హైకోర్టును విజ్ఞప్తి చేయడంతో హైకోర్ట్ స్టే విధించింది.

హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు పెట్టడం విరుద్ధ ప్రయోజనాలని గత వారం హెచ్‌సీఏ అంబుడ్స్‌మన్ జస్టిస్ వీ ఈశ్వరయ్య జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వును సవాలు చేస్తూ అజారుద్దీన్ పిటిషన్ దాఖలు చేశాడు. దీంతో పైవిధంగా ఈ ఆదేశాలు వెలువడ్డాయి.

అజారుద్దీన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది కె. రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఐదున్నర సంవత్సరాలకు పైగా అమలులో ఉందని, మాజీ క్రికెటర్ ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా, జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛలను ఉల్లంఘిస్తుందని తెలిపాడు.

హెచ్‌సీఏ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, అజారుద్దీన్ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు స్టాండ్‌కు అతని పేరు పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారని, ఇది స్వప్రయోజనాల కోసమే ఇలా చేశారని అన్నారు. ఎటువంటి మధ్యంతర ఉపశమనం ఇవ్వవద్దని కోరారు.

ఇరు వైపుల వాదనలను సమీక్షించిన హైకోర్ట్, తదుపరి విచారణ తేదీ వరకు అజారుద్దీన్ పేరు తొలగింపునకు సంబంధించి ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని జస్టిస్ కార్తీక్ హెచ్‌సీఏను ఆదేశించింది.

# కొన్నేళ్లుగా ముంబై ఇండియన్స్‌ను భయపెడుతున్న బౌలర్ అతనే! అంబటి రాయుడు షాకింగ్ కామెంట్స్



స్పోర్ట్స్ న్యూస్,30 ఏప్రిల్(క్రాంతిన్యూస్ ) : ఐపీఎల్ 2025లో మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. నాలుగు ప్లే ఆఫ్ స్థానాల కోసం ఏకంగా 8 జట్లు ఇప్పటికీ పోటీ పడుతున్నాయి. టోర్నీ దాదాపు 70 శాతంపైనే పూర్తి అయింది. అయినా కూడా ఇంకా ప్లే ఆఫ్స్‌కు ఒక్క టీమ్ కూడా అధికారికంగా క్వాలిఫై కాలేదంటే పోటీ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే.. ఈ సీజన్ ఆరంభంలో వరుసగా ఓటములతో తడబడిన ముంబై ఇండియన్స్ తర్వాత పుంజుకొని వరుస విజయాలతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో 10 మ్యాచ్‌ల్లో ఆ జట్టు 6 విజయాలు సాధించి.. 12 పాయింట్లతో పాటు మిగతా అన్ని టీమ్స్ కంటే మెరుగైన రన్‌రేట్‌తో ఉంది.

ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ గురించి ఆ జట్టు మాజీ ఆటగాడు అంబటి రాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ముంబై ఇండియన్స్ ఓ బౌలర్‌ను ఎదుర్కొలేక చేతులెత్తేసిందని, టీమ్ మీటింగ్‌లో అతని గురించి చర్చ వచ్చిన ప్రతీసారి, అతన్ని బౌలింగ్‌ను ఎదుర్కొవాలో సరైన ప్లాన్ లేక, అతనొక్కడని జాగ్రత్తగా చూసి ఆడాలని డిసైడ్ అయిపోయినట్లు రాయుడు పేర్కొన్నాడు. ఆ బౌలర్ మరెవరో కాదు.. విండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్. ఐపీఎల్‌లో ఎన్నో ఏళ్ల నుంచి కేకేఆర్‌కు ఆడుతున్న నరైన్.. ఇంకా మిస్టరీ స్పిన్నర్‌గానే కొనసాగుతున్నాడు. అతని బౌలింగ్ స్టార్టింగ్‌లో ఎంత కష్టంగా ఉండేదో ఇప్పటికీ చాలా మంది బ్యాటర్లకు అంతే ఇబ్బంది కరంగా ఉంది. అందుకే.. నరైన్ కేకేఆర్‌కు ఆస్థాన స్పిన్నర్‌గా మారిపోయాడు. తాజాగా మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ కేకేఆర్‌ను ఒంటిచేత్తో గెలిపించాడు.

200 ప్లస్ టార్గెట్‌ను అందుకోవడానికి డీసీ దూసుకెళ్తుంటే.. తన మిస్టరీ బౌలింగ్‌తో బ్రేక్‌కు వేశాడు. 3 కీలక వికెట్లు తీసి, డీసీకి విజయం దూరం చేసి, కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో కేకేఆర్‌ను గెలిపించి, ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచాడు. ఈ మ్యాచ్ తర్వాత కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న అంబటి రాయుడు నరైన్ విషయంలో ముంబై ఇండియన్స్ టీమ్ డ్రెస్సింగ్ రూమ్‌లో జరిగిన మీటింగ్స్ గురించి బయటపెట్టాడు. రాయుడు 2010 నుంచి 2017 వరకు 8 సీజన్లు ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన విషయం తెలిసిందే. ముంబై టీమ్‌తో చాలా కాలం ప్రయాణించిన తనూ చెప్పిన ఈ విషయం ఆసక్తికరంగా మారింది. ఒక రకంగా ముంబై ఇండియన్స్‌ను భయపెట్టిన, భయపెడుతున్న బౌలర్‌గా నరైన్ గురించి చెప్పుకోచ్చు. నరైన్ ముంబై ఇండియన్స్‌పై 26 మ్యాచ్‌ల్లో 6.65 ఎకానమీ రేటుతో 31 వికెట్లు పడగొట్టాడు.

# తుఫాన్ సెంచరీతో సంచలనం.. కట్‌చేస్తే.. వైభవ్‌కు ఊహించని షాకిచ్చిన ఐసీసీ..

స్పోర్ట్స్ న్యూస్,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ) : బీహార్ యువ బ్యాట్స్‌మన్ వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో తన బలమైన ప్రదర్శనతో ప్రపంచ క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు. అతనికి కేవలం 14 సంవత్సరాలు. కానీ, అతని ఆట స్టార్ ఆటగాళ్లను కూడా ఆకట్టుకుంటోంది. ఇటీవలే ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. గుజరాత్ జట్టుపై 35 బంతుల్లోనే అతను ఈ ఘనతను సాధించాడు. ఈ పవర్ ఫుల్ ఇన్నింగ్స్ తర్వాత, వైభవ్ సూర్యవంశీ త్వరలో టీం ఇండియా తరపున ఆడటం చూడవచ్చని అభిమానులు నమ్ముతున్నారు. చాలా మంది క్రికెట్ దిగ్గజాలు కూడా ఇదే భావిస్తున్నారు. కానీ, ఓ ఐసీసీ నియమం సూర్యవంశీకి ప్రస్తుతం 14 సంవత్సరాలు మాత్రమే. వచ్చే ఏడాది మార్చి 27న అతనికి 15 ఏళ్లు నిండుతాయి.

దీనికి ముందు, అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి కనీస వయోపరిమితి లేదు. దీని కారణంగా పాకిస్తాన్‌కు చెందిన హసన్ రజా కేవలం 14 సంవత్సరాల 227 రోజుల వయసులో టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. ఇది ఇప్పటివరకు అతి పిన్న వయస్కుడైన రికార్డుగా నిలిచింది.

ఈ ఐసీసీ పాలసీలో ఒక నిబంధన ఉంది. దీని కారణంగా వైభవ్ సూర్యవంశీ 15 ఏళ్లలోపు కూడా టీం ఇండియా తరపున ఆడవచ్చు. అసాధారణ పరిస్థితులలో, 15 ఏళ్లలోపు ఆటగాడిని తమ తరపున ఆడటానికి అనుమతించాలని క్రికెట్ బోర్డు ఐసీసీకి దరఖాస్తు చేసుకోవచ్చు. దీనిలో, అంతర్జాతీయ క్రికెట్ డిమాండ్లను సదరు ప్లేయర్ ఎదుర్కోగలడా



కారణంగా, అతను ప్రస్తుతానికి టీం ఇండియా తరపున ఆడటం కష్టంగా కనిపిస్తోంది.


వైభవ్ సూర్యవంశీకి షాకిస్తోన్న ఐసీసీ రూల్..!

నిజానికి, అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి ఐసీసీ అనేక నియమాలను రూపొందించింది. వాటిలో ఒకటి వయస్సుకు సంబంధించినది. దీని కారణంగా వైభవ్ సూర్యవంశీ టీం ఇండియాలోకి ప్రవేశించడానికి వేచి ఉండాల్సి రావొచ్చు. 2020 సంవత్సరంలో, ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్ కోసం కనీస వయస్సు విధానాన్ని రూపొందించింది. ఈ విధానం ప్రకారం, అంతర్జాతీయ క్రికెట్‌లో పాల్గొనాలనుకునే ఏ ఆటగాడికైనా కనీసం 15 సంవత్సరాలు నిండి ఉండాలి. మరోవైపు, వైభవ్ లేదా అని చూసే క్రమంలో ఐసీసీ ఆటగాడి ఆట అనుభవం, మానసిక ఆరోగ్యాన్ని పరిశీలిస్తుంది. ఐసీసీ అనుమతి ఇస్తే, ఏ ఆటగాడైనా 15 ఏళ్లలోపు టీం ఇండియా తరపున ఆడవచ్చు.

భారతదేశం తరపున అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడు సచిన్ టెండూల్కర్ అని తెలిసిందే. సచిన్ టెండూల్కర్ భారతదేశం తరపున తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడినప్పుడు అతని వయస్సు 16 సంవత్సరాలు 205 రోజులు. ఆ తర్వాత తన తొలి వన్డే మ్యాచ్ కూడా ఆడాడు. ఇటువంటి పరిస్థితిలో, వైభవ్ సూర్యవంశీ ఈ రికార్డును బద్దలు కొట్టగలడా లేదా అనేది ఆసక్తికరంగా ఉంటుంది.

# లెజెండరీ షూటింగ్ కోచ్ సన్నీ థామస్ కన్నుమూత

స్పోర్ట్స్ న్యూస్,30 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ) : ప్రఖ్యాత షూటింగ్ కోచ్, మాజీ జాతీయ చాంపియన్ సన్నీ థామస్ కన్నుమూశారు. ఆయన వయసు 83 ఏళ్లు. సన్నీ థామస్ షూటింగ్ జట్టుకు కోచ్‌గా ఉన్న సమయంలో భారత్ అనేక టోర్నీల్లో అత్యద్భుత ప్రదర్శన ఇచ్చింది. కొట్టాయంలోని ఉజావూర్ ఇంట్లో ప్రాణాలు విడిచారు. బ్రేక్ ఫాస్ట్ చేసిన తర్వాత అతనికి స్ట్రోక్ వచ్చినట్లు గుర్తించారు. ఆ సమయంలో ఆయన భార్య జోసమ్మ అక్కడే ఉన్నారు. తండ్రి సన్నీ థామస్ గుండెపోటుతో మృతిచెందినట్లు కొడుకు మనోజ్ సన్నీ పేర్కొన్నాడు.



కొట్టాయం జిల్లాలోని తిడనాడ్‌లో సెప్టెంబర్ 26, 191లో ఆయన జన్మించారు. రైఫిల్ షూటింగ్‌లో ఆయన జాతీయ చాంపియన్. అకాడమిక్స్‌లో ఇంగ్లీష్ బోధించేవారు.

1993 నుంచి 2012 వరకు భారత షూటింగ్ బృందానికి కోచ్‌గా చేశారాయన. ఆయన కోచ్‌గా ఉన్న సమయంలో ఇండియా .. ఒలింపిక్స్, వరల్డ్, ఏషియన్ , కామన్‌వెల్త్ గేమ్స్‌లో అనేక పతకాలు సాధించింది. 108 బంగారు, 74 సిల్వర్, 53 కాంస్య పతకాలు సాధించింది. రైఫిల్ 3 పొజిషన్ ఓపెన్ సైట్ ఈవెంట్‌లో నేషనల్ చాంపియన్‌గా నిలిచాడతను.

కొట్టాయం రైఫిల్ క్లబ్‌లో అతను షూటింగ్ ప్రారంభించాడు. సన్నీ థామస్ జాతీయ కోచ్‌గా ఉన్న సమయంలో.. అనేక మంది యువ షూటర్లు ఆవిర్భవించారు. 2004 ఏథేన్స్ ఒలింపిక్స్‌లో మేజర్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్(సిల్వర్), 2008లో అభినవ్ బింద్రా(గోల్డ్), 2021 లండన్ ఒలింపిక్స్‌లో విజయ్ కుమార్(సిల్వర్), గగన్ నారంగ్(బ్రాంజ్)లు పతకాలు అందుకున్నారు.

## లైక్స్ కోసం ఏదైనా రాసేస్తారు..: మౌనీరాయ్



ఇటీవల తన కొత్త సినిమా ప్రచారంలో భాగంగా జరిగిన ఈవెంట్‌లో నటి మౌనీరాయ్ న్యూలుక్‌లో కనిపించారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె అందం కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రచారం జరిగింది. ఈ లుక్‌లో కొన్ని ఏఐ వీడియోలను కూడా క్రియేట్ చేసి షేర్ చేశారు. తాజాగా దీనిపై మౌనీరాయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటివి ప్రచారం చేసేవారిని చూస్తే జాలి వేస్తుందన్నారు.

"నా లుక్‌పై వచ్చిన ఎన్నో ఏఐ వీడియోలు చూశాను. అవి భయంకరంగా ఉన్నాయి. నా ముఖాన్ని వేరొకరి శరీరానికి అతికించారు. ఆ వీడియోలు చూడడానికి కూడా చాలా అసహ్యంగా ఉన్నాయి. ఇలాంటివి క్రియేట్ చేయడం వల్ల వారికి ఎలాంటి ఆనందం వస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కాదు. వారి లక్ష్యం ఏమిటనేది తెలియదు. ఇలాంటివారు ఎవరిలోనూ మంచిని చూడలేరు. నేను సోషల్ మీడియాను ఉపయోగించడం ప్రారంభించిన తొలినాళ్లలో నెగెటివ్ కామెంట్స్ చేసేవారి ప్రొఫైల్ ఓపెన్ చేసి వారి గురించి తెలుసుకొని బ్లాక్ చేసేదాన్ని. ఇప్పుడు ఇలాంటి వారిని చూస్తే జాలి వేస్తోంది. వారికి సరైన బుద్ధిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తాను. వారి లైక్‌ల కోసం సెలబ్రిటీలపై చెత్త సమాచారమంతా రాస్తారు" అని అసహనం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం మౌనీరాయ్ 'ది భూత్నీ' ప్రచారంలో బిజీగా ఉన్నారు. సంజయ్‌దత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సిద్ధాంత్ సచ్‌దేవ్ దర్శకత్వం వహించారు. మే1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తనకు చాలా ప్రత్యేకమని మౌనీ ఇటీవల ఓ కార్యక్రమంలో తెలిపారు. ఇందులోని స్టంట్స్ కోసం డూప్స్‌ను ఉపయోగించలేదని.. తానే స్వయంగా చేశానని చెప్పారు.

## పబ్లిసిటీ గురించి అసలు పట్టించుకోను: వెంకటేశ్



రజనీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు స్టార్ హీరో వెంకటేశ్. ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆధ్యాత్మిక ప్రయాణం గురించి చెప్పారు. అలాగే తాను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు రజనీకాంత్ ఓ సలహా ఇచ్చారని అప్పటినుంచి ఇప్పటివరకూ ఆ సలహానే పాటిస్తున్నానన్నారు.

"రజనీకాంత్‌కు, నాకు ఇద్దరికీ ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. మా నాన్నతో కలిసి ఆయన వర్క్ చేశారు. నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ సమయంలో బ్యానర్లు కట్టారా? పోస్టర్‌లలో మన ముఖం బాగా కనిపిస్తుందా? మ్యాగజైన్ ఫ్రంట్ పేజ్‌లో మన ఫొటో వేశారా? ఇలాంటి వాటి గురించి ఆలోచించొద్దన్నారు. మన పని మనం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అప్పటినుంచి ఇప్పటివరకూ అదే సలహాను పాటిస్తున్నాను. పబ్లిసిటీ గురించి పట్టించుకోను. దేని గురించి ఎక్కువగా ఆలోచించను" అని వెంకటేశ్ చెప్పారు.

ఇక ఇదే ఇంటర్వ్యూలో వెంకటేశ్ తనకు అరుణాచలం అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. రమణ మహర్షిని ఆరాధిస్తానని తెలిపారు. చిన్నప్పటినుంచి ఆధ్యాత్మిక భావాలు ఎక్కువేనని చెప్పారు. దేవుడంటే భయం ఎక్కువని.. భగవంతుడికి సంబంధించిన ఎన్నో పుస్తకాలు చదివినట్లు తెలిపారు. 'ఘర్షణ' సమయంలో తాను ప్రయాణిస్తున్న పడవ మునిగిపోయిందని దేవుడి దయతోనే ఎలాంటి ప్రమాదం జరగకుండా బయటపడినట్లు చెప్పారు.

## 'హిట్ 3' టికెట్ ధరలు పెంపునకు ఏపీ ప్రభుత్వ అనుమతి




నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'హిట్ 3' విడుదలకు సిద్ధమవుతోంది. బ్లాక్ బస్టర్ హిట్ ఫ్రాంచైజీ నుండి వస్తున్న ఈ మూడవ చిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. నాని ఈ చిత్రంలో హీరోగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు కూడా చేపట్టారు. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది.

తాజాగా, ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. తెలంగాణలో టికెట్ ధరల పెంపునకు అవకాశం లేకపోగా, ఏపీలో మాత్రం ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్ ధరపై రూ.50, మల్టీప్లెక్స్‌లలో రూ.75 అదనంగా పెంచుకోవచ్చు. ఈ పెంచిన ధరలు సినిమా విడుదలైన తేదీ నుండి వారం రోజుల పాటు అమల్లో ఉంటాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.

## 'పెద్ది'.. బరిలోకి మళ్లీ అప్పుడే!



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ .. దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' . మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ సినిమా.. తదుపరి షెడ్యూల్‌ను మే రెండో వారంలో ప్రారంభించుకోనున్నట్లు సమాచారం. ఈలోగా చరణ్ మే 9న లండన్ టుస్సాడ్స్‌లో జరిగే తన మైనపు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలోనూ.. 11న రాయల్ ఆల్బర్ట్ హాల్‌లో జరగనున్న 'ఆర్ఆర్ఆర్' రాయల్ ఫిల్హార్మోనిక్ లైవ్ కన్సర్ట్‌లోనూ పాల్గొననున్నారు. ఈ వేడుకలో చెర్రీతో పాటు ఎన్టీఆర్, రాజమౌళి, కీరవాణి సందడి చేయడమే కాక ప్రీ-ఫిల్మ్ టాక్‌లో భాగంగా ప్రేక్షకులతోనూ ముచ్చటించనున్నారు. మే 14తర్వాత రామ్‌చరణ్ మళ్లీ 'పెద్ది' చిత్రీకరణ కోసం సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు తెలిసింది. ఇది ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే బలమైన భావోద్వేగాలు నిండిన క్రీడా నేపథ్య చిత్రంగా ముస్తాబవుతోంది. దీంట్లో చరణ్ ఆట కూలీగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు.

## షారుక్‌తో 6వ సారి జోడి కడుతున్న దీపికా పదుకొనే.!

బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొనే సినిమాలకు గ్యాప్ తీసుకున్న విషయం తెలిసిందే. జవాన్, కల్కి చిత్రాల తర్వాత మళ్లీ దీపికా ఏ సినిమాలోను నటించలేదు.




గతేడాది తల్లిగా బాధ్యతలు తీసుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం అమ్మతనాన్ని ఎంజాయ్ చేస్తుంది.

ఇదిలావుంటే దీపికా మళ్లీ సినిమాలకు ఒకే చెబుతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఆమె బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ నటిస్తున్న కింగ్ సినిమాలో హీరోయిన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఐదు సార్లు షారుక్‌తో జోడి కట్టిన ఈ అమ్మడు తాజాగా మరోసారి సినిమా చేయబోతుంది. దీనికి సంబంధించి బాలీవుడ్ మీడియాలో ప్రస్తుతం వార్తలు వైరల్‌గా మారాయి. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో షారుఖ్ కూతురు సుహానా ఖాన్ కూడా ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. షారుఖ్ 'ఓం శాంతి ఓం' సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన దీపికా పదుకొనే ఆ తర్వాత షారుఖ్‌తోనే కలిసి 'చెన్నై ఎక్స్‌ప్రెస్' 'హ్యాపీ న్యూ ఇయర్', 'పఠాన్', 'జవాన్' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించింది. 'కింగ్' వీరిద్దరి కలయికలో వస్తున్న 6వ చిత్రం. ఈ చిత్రంలో అభిషేక్ బచ్చన్ మరియు జైదీప్ అహ్లావత్ కూడా ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. 'కింగ్' సినిమా ముంబైలో మే 18 నుండి షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్, సచిన్-జిగర్ సంగీతం అందిస్తున్నారు.

## 'రైడ్ 2'లో తమన్నా స్పెషల్ సాంగ్.. ప్రచారం కోసం కాదన్న నిర్మాతలు

ఇటీవల వచ్చిన 'స్త్రీ 2' సినిమాలో 'ఆజ్ కీ రాత్' అంటూ ప్రేక్షకులను ఉర్రూతలూగించారు తమన్నా .ఇప్పుడు ఇదే జోష్‌తో 'రైడ్ 2'లో ఓ పాటతో అలరించనున్నారు. ఇటీవల విడుదలైన ఈ పాట ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. అయితే రైడ్ 2 చిత్రంలో ఈ పాటను ఉద్దేశపూర్వకంగా పెట్టారని .. కథతో సంబంధం ఉండదని కొన్ని వార్తలు ప్రచారం అవుతున్నాయి. తాజాగా వాటిని నిర్మాతలు ఖండించారు. అలాగే ఈ ఒక్క పాట కారణంగానే క్లియర్ 'యూ' సర్టిఫికెట్ రావాల్సిన సినిమాకు 'యూ/ఏ' వచ్చిందని సోషల్ మీడియాలో పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. నిర్మాతలు తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దీనిపై కూడా స్పష్టతనిచ్చారు.



బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రాజ్‌కుమార్ గుప్తా తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకు 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. దీని గురించి నిర్మాతలు మాట్లాడుతూ.. "తమన్నా స్పెషల్ సాంగ్ కారణంగా దీని సెన్సార్ సర్టిఫికెట్ మారిందని కొందరు అభిప్రాయపడుతున్నారు. దానిలో వాస్తవం లేదు. 'యూ' సర్టిఫికెట్ రావాలంటే సినిమాలో కొన్ని కట్స్ చేయాలని సూచించారు. మేం ఎలాంటి కట్స్ చేయలేదు. ఇక ఆ పాట కూడా ప్రచారం కోసం పెట్టలేదు. కథలో అది కూడా ఓ భాగమే. థ్రిల్లర్ సినిమాల్లో ఇలాంటి పాటలు బలవంతంగా అనిపిస్తాయనేది వాస్తవమే. కానీ, సినిమా చూస్తే దీనిపై అందరికీ స్పష్టత వస్తుంది" అని నిర్మాత భూషణ్ కుమార్ తెలిపారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com